

# అధికారులే... ఇసుకాసురులు..?

- అధికారులకు కాసుల పంటగా 'ఇసుక వ్యాపారం'
- ట్రాక్టర్ యజమానులతో కుమ్మక్కు
- పట్టుకున్న ట్రాక్టర్లను వదిలేస్తున్న వైనం
- నియంత్రించాల్సిన అధికారులే ప్రోత్సహిస్తున్నారని ఆరోపణలు
- ఇసుకను రవాణాను ఆపలేరంటున్న ఇసుకాసూరులు

2 లో..




వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 19, మే 2025 | 16 పేజీలు


## మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ,శిశు, సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ

వివరాలు2లో..





# అధిష్టానం ఆశీర్వాదం ఎవరికి..?

- ములుగు డిసిసి పీఠం కోసం పలువురు పోటీ
- అధ్యక్ష పీఠంపై కన్నేసిన సీనియర్లు
- కమ్మ, బీసీ సామాజిక వర్గ నేతల సేవలకు గుర్తింపు దక్కేనా
- క్రియాశీలక రాజకీయాల్లో సూర్య ముందంజ
- కార్యకర్తల గుండెల్లో వారసుడి స్థానం సుస్థిరం

2 లో..

ములుగు జిల్లా బ్యూరో, ప్రభాత వార్త : ములుగు జిల్లా డిసిసి పీఠం కోసం సీనియర్ నాయకులు, ఆది నుండి పార్టీ కోసం, పార్టీ సంస్థాగత పటిష్టత కోసం అహర్నిశలు కష్టపడ కొందరు నేతలు డిసిసి అధ్యక్ష పదవికి పైరవీపావులు కదుపుతున్నారు. ప్రస్తుత జిల్లా అధ్యక్షుడు పదవీకాలం ముగియనుండడంతో పాటు ఆయన జడ్పీ చైర్మన్ రేసులో ఉండడంతో, ఈసారి డిసిసిపీఠంపై కన్నేసిన ఆశావహులు కొందరు ఎక్కువగానే కనపడుతున్నారు. ఎటువంటి లాభా పేక్ష లేకుండా క్షేత్రస్థాయిలో పార్టీ పటిష్టతకు సర్వం ఒడ్డి ప్రజలలో మంచి గుర్తింపు పొందిన కమ్మ సామాజిక వర్గానికి చెందిన సూరపనేని నాగేశ్వరరావు, బిసి సామాజిక వర్గానికి చెందిన గొల్లపల్లి రాజేందర్ గౌడ్(గౌడ), ఇరసవడ్ల వెంకన్న(పద్మశాలి) పేర్లతో పాటు, అనేక రాజకీయ ఆటుపోట్లని సమర్ధవంతంగా ఎదుర్కొంటు నిత్యం ప్రజలతో మమేకమై ఉంటున్న మంత్రి సీతక్క తనయుడి సూర్య పేరు కూడా బలంగా వినబడుతోంది.







# అధిష్టానం ఆశీర్వాదం ఎవరికి...?

మొదటిపేజీ తరువాయి

## డిసిసి పగ్గాలు సూర్యకే అంటున్న యువత...

క్రియాశీలక రాజకీయాలలో రోజురోజుకు తనకంటూ ఒక ప్రత్యేక సుస్థిరమైన స్థానాన్ని ఏర్పరచుకుంటున్న మంత్రి సీతక్క తనయుడు సూర్యకే డిసిసి పగ్గాలు అప్పజెప్పాలని క్షేత్రస్థాయిలో యువత నుండి వాయిస్ వినపడుతోంది. ప్రతి సందర్భంలో తనకంటూ ఒక ప్రత్యేకతను ఏర్పరచుకుంటూ గ్రామస్థాయి నుండి విస్తృతమైన నెట్వర్క్ కలిగి ఉన్నాడు.ఎటువంటి కార్యక్రమమైనా తన దృష్టికి వచ్చిందంటే అక్కడికి వెళ్లి తీరాల్సిందే.. యువతలో సూర్య అంటే ఒక నమ్మకం... మంత్రి తనయుడిగా కాకుండా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపుని తెచ్చుకొని పార్టీని బలోపేతం చేసే దిశగా అహర్నిశలు కృషి చేస్తున్నాడు.యువకుడు కావడంతో యువత పెద్ద మొత్తంలో సూర్య మాటకి కట్టుబడి ఉంటారు. శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలలో అత్యధిక మెజారిటీ రావడానికి సూర్య చేసిన కృషి మరువలేనిదని అత్యధిక మెజారిటీకి కీలకంగా వ్యవహరించిన యువ ఓటర్లు అంటారు. తాను చేపట్టిన పనిని మడమ తిప్పకుండా నెరవేర్చి లక్ష్యం చేరుకోవడం సూర్యకే చెల్లుబాటు అని కార్యకర్తలు అంటారు.కార్యకర్తలకి ఏ కష్టనష్టం వచ్చిన నేనున్నానంటూ అభయమిస్తూ ఆదుకున్న సందర్భాలు అనేకం... మంత్రి సీతక్క లాగానే సూర్య కూడా అనేక సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొంటూ రాష్ట్రవ్యాప్తంగా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. 2023 శాసనసభ ఎన్నికలలో మంత్రి సీతక్కకు అత్యధిక మెజారిటీ రావడంలో సూర్య పాత్ర కీలకమైనది జగమెరిగిన సత్యం..

## నూరపునేని కి అవకాశం దక్కేనా...?

అనేక సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని ఉన్న నూరపనేని నాగేశ్వరరావు క్లిష్ట పరిస్థితులలో పార్టీని ఒడ్డెక్కించి అనేక సందర్భాలలో ట్రబుల్ షూటర్ గా పేరుపొందాడు. కార్యకర్తలకు, అభిమానులకు చల్వాయి నాగేశ్వరరావుగా సుపరిచితుడైన ఇతను కూడా ములుగు జిల్లా డిసిసి అధ్యక్ష పీఠం ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. 2023 శాసనసభ ఎన్నికలకు ముందు డిసిసి బరిలో ప్రస్తుత అధ్యక్షుడు పైడాకుల అశోక్ పేరుతో పాటు నూరపనేని నాగేశ్వరరావు పేరు కూడా వినబడింది. ఈ క్రమంలో అధిష్టానం పైడాకుల అశోక్ వైపు మొగ్గుచూపి నూరపనేని నాగేశ్వరరావుకి మొండి చేయి ఇచ్చిందనే ప్రచారం కూడా అప్పట్లో జరిగింది.ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం కష్టపడుతూ, బలమైన కమ్మ సామాజిక వర్గం అండ కలిగిన నూరపనేని డిసిసి అధ్యక్ష పదవికి సమర్థుడని కార్యకర్తల మనోగతం.మంత్రి సీతక్కకు అత్యంత సన్నిహితుడైన నూరపనేని నాగేశ్వరరావుకి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆశీస్సులు కూడా ఉన్నట్టు తెలుస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నాయని పేరు ఉంది.తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత తెలంగాణలో తెలుగుదేశం పార్టీ కనుమరుగయింది.ఆ పార్టీలోని ప్రముఖ నాయకులు అనేకమంది కారు ఎక్కారు. ఈ క్రమంలో వివిధ ఎన్నికలలో కమ్మ సామాజిక వర్గం అమితంగా ఇష్టపడే టిడిపి ఓటు బ్యాంకును కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా మలచడంలో అనేకసార్లు తన చాణక్యతను ప్రదర్శించి కాంగ్రెస్ పార్టీని విజయ తీరాలకు చేర్చాడనే పబ్లిక్ టాక్ ఉంది.

## డిసిసి అధ్యక్ష పీఠం బరిలో గొల్లపల్లి రాజేందర్ గౌడ్...

ములుగు జిల్లా కిసాన్ కాంగ్రెస్ సెల్ అధ్యక్షులుగా కొనసాగుతున్న గొల్లపల్లి రాజేందర్ గౌడ్ కిజిల్లాలో వివిధ సామాజిక వర్గాలకు చెందిన ప్రజలతో అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నాయి.రాష్ట్రస్థాయిలో పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ లాంటి నేతలతో నిత్యం రాజేందర్ గౌడ్ టచ్ లో ఉంటారని వినికిడి. ములుగు మండలం అబ్బాపూర్ గ్రామానికి చెందిన గొల్లపల్లి కాంగ్రెస్ పార్టీకి వీర విధేయుడుగా మంత్రి కోరిక జగన్ నాయక్ కాలం నుండి ఉంటూ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పార్టీ బలపడటానికి విశేష కృషి చేశారు.జిల్లా కిసాన్ కాంగ్రెస్ సెల్ అధ్యక్షుడిగా జిల్లా రైతాంగానికి అత్యంత సన్నిహితుడుగా ఉన్నాడు.రెండు పర్యాయాలు మంత్రి సీతక్క గెలుపులో, ప్రస్తుత ఎంపీ బలరాం నాయక్ గెలుపులో క్రియాశీలకంగా వ్యవహరించినట్లు అధిష్టానం దృష్టిలో గొల్లపల్లి కి మంచి పేరు ఉంది.ములుగు జిల్లా డిసిసి అధ్యక్ష పీఠం ఆశిస్తున్న వారి జాబితా పెద్దగానే ఉంది. మంత్రి సీతక్కకు అత్యంత సన్నిహితులుగా ఉంటున్న గ్రంథాలయ కమిటీ చైర్మన్ బానోతు రవి చందర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామిరెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇరసవడ్ల వెంకన్న ఆశావాహులు జాబితాలో ఉన్నారని వినికిడి. ఆశావాహులు అందరూ కూడా వివిధ సందర్భాలలో పార్టీ పటిష్టత కోసం క్రియాశీలకంగా వ్యవహరించిన వారే కావడంతో ఈ ఎంపిక పై ఉత్కంఠ నెలకొంది. రాష్ట్ర అధిష్టానం నిర్ణయమే కీలకమా...రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ బాధ్యతలు చేపట్టిన నాటి నుండి కాంగ్రెస్ పార్టీ మంచి జోష్ మీద ఉంది. పార్టీ సంస్థాగత పటిష్టతకు ఆమె తీసుకునే నిర్ణయాలు మెరుగైన ఫలితాలు కనబడుతున్నాయి. అందుకే డిసిసి అధ్యక్ష పగ్గాలు ఎవరు చేతిలో పెట్టాలని నిర్ణయం పై అధిష్టానం ఎంపికే ఫైనల్ అనే వాదన కూడా వినపడుతుంది.అయితే సమర్థుడైన నాయకుడికిజిల్లా డీసీసీ పగ్గాలు అప్పజెప్పి మిగిలిన నేతలకు జిల్లాలో కీలక పదవి, లేకపోతే ఏదైనా కార్పొరేషన్ చైర్మన్ పదవి కట్టబెట్టే యోచనలో అధిష్టానం హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది.ఏది ఏమైనప్పటికి ఈసారి డిసిసి పీఠం పై కూర్చునే నేత అన్ని వర్గాలను సమన్వయపరచుకుంటూ,పదునైన రాజకీయ వ్యూహాలతో ఓటు బ్యాంకును పదిలంగా ఉంచుకుంటూ ముందుకు నడుస్తూముచ్చటగా మూడో సారి మంత్రి సీతక్కను తెలంగాణ రాష్ట్రంలో హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా నిలబెట్టి, అఖండ మెజారిటీ సాధింపు దిశగా క్రియాశీలక పాత్ర పోషించాలని,ఇదే క్రమంలో సూర్య లాంటి యువ నాయకుడికి జిల్లా సారధ్య బాధ్యతలు అప్పజెప్పి, అనేక సంవత్సరాలుగా పార్టీ కోసం కష్టపడిన ఆశావాహులకి పార్టీలోసముచిత స్థానం కల్పించాలని పార్టీ కార్యకర్తలు,అభిమానులు కోరుకుంటున్నారు.



# అధికారులే... ఇసుకాసూరులు..?

నెల్లికుదురు,మే 18, ప్రభాతవార్త

మండలంలో ఇసుక వ్యాపారం రోజురోజుకు జోరందుకుంటుంది.ప్రస్తుతం మే నెల ఎండాకాలం కావడంతో ఆకేరువాగులో నీరు పూర్తిగా తగ్గిపోవడం తో కంటికింపైన, చూడగానే ఆకట్టుకునే సన్నని ఇసుక లభిస్తుండటంతో, మండుటెండలను సైతం ఇసుకాసూరులు లెక్కచేయడం లేదు. వానపడితే వాగులోకి నీరొస్తుంది, ఇదే అదును ఇప్పుడే దండుకోవాలనే అనే ఆలోచన తో ఇసుకాసూరులు రెచ్చిపోతున్నారు. అక్రమ ఇసుకను తరలించడంతో మాకు మేమే సాటి అనే రీతిలో ట్రాక్టర్లు పరిమితికి మించిన వేగాలతో రోడ్డునెక్కుతున్నాయి,ఈ మధ్య కాలంలో నడి భస్టాండ్ నుండి ఇసుకకు పర్మిషన్ తీసుకున్నాం,మమ్మల్ని అడిగే వారెవ్వరు అనే రీతిలో పోలీస్‌స్టేషన్ ముందునుండి పోతున్నా ఏ మాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు.అక్రమ ఇసుకను ఇంత భయం లేకుండా రవాణా చేస్తున్నా ట్రాక్టర్లకు పర్మీషన్ ఇస్తున్నదేవరని ప్రజలు ప్రశ్నిస్తున్నారు ? అధికారులు ఒకే అంటే ఆకేరువాగునంతా దోచుకున్నా ఉన్నతాధికారులకు పట్టదా అని జనం అడుగుతున్నారు.ఇక రెవిన్యు అధికారులు మాత్రం తాము తక్కువేమి కాదన్నట్లుగా పట్టుకునేది మేమే,వచ్చేది మావారే అన్నట్లుగా ట్రాక్టర్ యజమానులతో కిందిస్థాయి సిబ్బంది నడిపే మధ్యవర్తిత్వంతో యదేచ్ఛగా ఇసుక రవాణా చేసుకోవడానికి ఊతం ఇస్తున్నారని బహిరంగా ప్రజలు చర్చించుకుంటున్నారు.రెవిన్యుకు చెందిన కిందిస్థాయి సిబ్బంది ఒక్కరు ఏకంగా కొన్ని ట్రాక్టర్లను దత్తత తీసుకుని వారికి సమాచారం ఇస్తు,వచ్చే పోయే కదలికలను తెలుపుతూ ఇసుక వ్యాపారం చేస్తున్నారని వదందులు వస్తున్నాయని,ఈ మధ్య కాలంలో దత్తత తీసుకుని ఇసుక ట్రాక్టర్లను నడిపిస్తున్న ఆకిందిస్థాయి సిబ్బందిని రెడ్ హాండెండ్‌గా దొరకపడుతామని పలువురు హెచ్చరిస్తున్నారు.ఇసుక దందా నడిపించేదంతా ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకోవడానికి పొయ్యే అసిబ్బందే అక్రమ ఇసుక ఆజ్యం పోస్తూ తద్వార ఉన్నతాధికారులను ఇసుక మత్తులో దించుతున్నారని,దీనితో ఇసుక సూరులకు అదురు బెదురు లేకుండా పోయిందని ప్రజలు వాపోతున్నారు.ఇప్పటివరకు మండలంలోని ఆకేరువాగుల వద్ద ఎన్నిట్రాక్టర్లు పట్టుకున్నారు,ఎన్ని ట్రాక్టర్లకు జరిమాన విధించారని ప్రజలు అడుగుతున్నారు.

## ఆకేరువాగులో పట్టుకున్నట్లే పట్టుకుని ఇసుకట్రాక్టర్లను వదిలేస్తున్నారు

ఆకేరువాగు నుండి ఇసుకను తరలిస్తున్నారని ఎవ్వరైన ప్రజలు సమాచారం ఇస్తే సంబందిత శాఖకు చెందిన కిందిస్థాయి సిబ్బంది సమాచారం ఇచ్చిన వ్యక్తిని అవుతలి వ్యక్తి తెలియచేస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ క్రమంలో ట్రాక్టర్లను జనం కోసం పట్టుకుని,మనికోసం విడిచిపెడ్తు,ఏవ్వరు లేరని,ఏట్రాక్టర్లు ఆనుకను తరలించలేదని బుకాయిస్తున్నారని ఇందువల్లనే అధికారులకు కాసుల పంటగా 'ఇసుక వ్యాపారం' మారగా,ఇసుకాసూరులకు మాత్రం ఇంకెందుకు బయం ఉంటుందని ప్రజలు కన్నెర్ర చేస్తున్నారు.

## ఎస్పి,జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అప్పట్లో ఇసుక రవాణా జరుగలేదు

గత రెండు మాసాల కిందట అక్రమ ఇసుకరవాణాను అడ్డుకట్టవేయడానికి తీసుకున్న చర్యల్లో బాగంగా ఆకేరువాగు వద్ద ప్రత్యేక నిఘా విభాగం ఏర్పాటు చేయడంతో కాస్త అప్పుడు మాత్రం ఇసుకాసూరులు ఇసుకను తరలించాలంటే దడుచుకునే వారని ఇప్పుడు అలాంటి నిఘా క్యాంప్‌ను ఎందకు ఎత్తివేసినట్లని ప్రజలు చర్చించుకుంటున్నారు.ఇప్పటికైన ఆకేరువాగుల వద్ద అక్రమ ఇసుక రవాణాకు ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయాలని,నియంత్రించే అధికారులకోసం ప్రజలు వేచిచూస్తున్నామం టున్నారు.

# మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ,శిశు, సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క)

**ములుగు, మే 18, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం లో తొలిసారిగా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ములుగు ఆధ్వర్యంలో డేటా ప్రో సంస్థ ట్రెనింగ్ పార్టనర్ గా ములుగు జిల్లా జగ్గన్నపేటలోని మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఆదివారం జిల్లాలోని జగ్గన్నపేట గ్రామంలో ఈ శిక్షణ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని జిల్లా సంక్షేమ అధికారిణి శ్రీమతి కూచన శిరీష అధ్యక్షతన నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి విచ్చేసిన పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మరియు మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీమతి డా. దనసరి అనసూయ (సీతక్క) జిల్లా కలెక్టర్ శ్రీ దివాకర తో కలిసి రిబ్బన్ కత్తిరించి ఈ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమానికి సభాధ్యక్షత వహించినటువంటి జిల్లా సంక్షేమ అధికారిణి శ్రీమతి కూచన శిరీష స్వాగతోపన్యాసం చేస్తూ మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని జిల్లా మహిళా సాధికారత కేంద్రం ద్వారా జిల్లాలో మహిళా ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించడం కోసం నిర్వహించినటువంటి వివిధ కార్యక్రమాలను గూర్చి వివరించారు. అనంతరం మహిళలను స్వయం ఉపాధి వైపు నడిపించేలా రాష్ట్రం లోనే ఎక్కడా లేని విధంగా, తొలి సారి మన ములుగు జిల్లాలో మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆర్థిక సౌజన్యంతో (నిధులతో), డేటా ప్రో సంస్థ ట్రెనింగ్ పార్టనర్ గా రూపొందించిన మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా 175 మంది మహిళలకు ఒక్కొక్కరికీ రూ.లు 15,000 చొప్పున మొత్తం 175 మందికి రూ.లు 26,25,000/ కేటాయించడం జరిగిందని, 30 రోజుల పాటు ఇట్టి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర మాట్లాడుతూ సమాజంలో ఒకప్పుడు మహిళలపై ఉన్న వివక్ష నేడు లేదని, అందరూ సమానంగా ఉపాధి అవకాశాల కోసం ప్రయత్నిస్తూ కుటుంబ నిర్వహణలో పురుషులతో సమానంగా స్త్రీలు కూడా భాగమవుతున్నారని అన్నారు. ప్రభుత్వం కూడా మహిళల అభ్యున్నతికోసం ఎన్నో కార్యక్రమాలను తీసుకువస్తున్నాయని, తమలోని సామర్ధ్యాలు ఏంటి అనేది మహిళలు ఆలోచించుకొని, వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకుని మహిళలు ఉన్నతంగా ఎదగాలని సూచించారు. మంత్రివర్యులు ప్రత్యేక చొరవతో అనేక కార్యక్రమాలను మొట్టమొదటిసారిగా మన ములుగు జిల్లాలో నిర్వహించుకుంటున్నా మన్నారు. అనంతరం మంత్రి వర్యులు డా. దనసరి అనసూయ (సీతక్క) ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.., ఇల్లాలి అక్షరాస్యత ఇంటికి వెలుగు అని, ఇల్లాలి "ఆర్థిక అక్షరాస్యత ఈ దేశానికే వెలుగు" అని ప్రగాఢంగా నమ్మిన మన ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి సారథ్యంలో మహిళలను కోటీశ్వరులను చేయాలని ఉద్దేశంతో, మహిళలు ఆర్థిక స్వావలంబనతో ఎదిగేలా చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వ ముందుకు వెళ్తుందని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో స్త్రీని ఇంటి మహా లక్ష్మిగా భావించడం జరుగుతుందని, అందులో భాగంగానే మన ప్రజా ప్రభుత్వం మహా లక్ష్మీ ఉచిత బస్సు పథకం తీసుకు రావడం జరిగిందని అన్నారు. అన్ని విషయాల్లో మహిళలు కూడా భాగస్వామ్యం వహించేలా వంటింటి నుండి వారి అడుగు బయటకు పడేలా ఒక గుణాత్మకమైన మార్పును తీసుకు వచ్చిందని అన్నారు. మన తెలంగాణా ప్రభుత్వం ఆ కోణంలోనే ఆలోచించి మహిళలకు, మహిళా సంఘాల ఆధ్వర్యంలో బస్సులు కొనుగోలు చేసి తెలంగాణా ఆర్టీసీ కి అద్దెకివ్వడం ద్వారా వారిని ఓనర్లుగా తీర్చిదిదడం జరుగుతుందని ఇలా కోటి మంది మహిళలను కోటీశ్వరులను తీర్చిదిద్దేలా ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించుకుందని అన్నారు.ప్రభుత్వం ద్వారా అందించే ఇందిరమ్మ ఇండ్లు కావచ్చు మరేదైనా ఇతర సంక్షేమ పథకాలు అన్నీ ఇంటి ఆడబిడ్డ పేరు మీదనే మంజూరు చేస్తూ తెలంగాణా ప్రభుత్వం ఆడబిడ్డలకు అండగా ఉంటుందని తెలిపారు. మహిళా సాధికారత కేంద్రం మరియు డేటా ప్రో సంస్థ ల ఆధ్వర్యంలో ప్రారంభించుకున్న ఈ శిక్షణ ద్వారా మీరంతా స్వయం ఉపాధి వైపు అడుగేయాలని, మీరు ఇప్పుడు వేసే ఈ తొలి అడుగులే ఓ మహా వ్యాపార సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసేలా ముందుకు తీసుకు వెళతాయని, కాకపోతే దానికి తగిన ఓర్పు, పట్టుదల, అంకిత భావం, ముఖ్యంగా కుటుంబం నుండి ప్రోత్సాహం అవసరం అని ఈ శిక్షణకు వచ్చిన మహిళలకు సూచించారు. అనంతరం ఈ శిక్షణలో పాల్గొనబోతున్న అక్కా చెల్లెల్లు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రామకృష్ణ, మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ రమాదేవి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె.ఓంకార్, సఖి సెంటర్ అడ్మిన్ లావణ్య, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ నరేష్ మరియు వివిధ విభాగాల సిబ్బంది, ఇతర జిల్లా స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, డేటా ప్రో సంస్థ సిబ్బంది, జిల్లా సంక్షేమాధికారి కార్యాలయ సిబ్బంది, శిక్షణకు విచ్చేసిన గ్రామ

# డబ్బులు ఇవ్వడం లేదని అత్తమామలపై కత్తులతో దాడి

## అక్కడికక్కడే అత్త మృతి

*గుండాల, మే 18 ప్రభాతవార్త:*

తాగిన మైకంలో డబ్బులు అడిగితే ఇవ్వడం లేదని అత్తమామల పైన ఓ అల్లుడు దాష్టికానికి దిగారు. విచక్షణ కోల్పోయి అత్తమామలపై మారణాయుధాలతో దాడి చేశారు .ఈ ఘటనలో అత్త గుజ్జులోత్ జున్ను బాయ్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. ప్రాణాపాస్థితిలో ఆసుపత్రిలో మామ చికిత్స పొందుతున్నాడు .ఈ సంఘటన గుండాల మండలం సుద్దాల గ్రామంలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్. ఐ జి. సైదులు తెలిపిన వివరాలుప్రకారం జనగామ జిల్లా లింగాల గణపురం మండలం మాణిక్య పురం గ్రామానికి చెందిన గూజులోత్ జున్ను బాయ్ ఆమె భర్త చిన్న రాజయ్యలు సుద్దాల గ్రామంలోని గూడ పృద్వి అనే రైతుకు చెందిన మామిడి తోటను లీజుకి తీసుకొని జీవనం గడుపుతున్నారు. ఆమె అల్లుడైన కాల్వ కనకయ్య పీకలోతు తప్ప తాగి ఎవరు లేని సమయం చూసి అడిగిన డబ్బులు ఇవ్వడం లేదని శనివారం రాత్రి దాడి చేశారని, ఈ దాడిలో అత్త జున్ను బాయ్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా తీవ్రంగా గాయపడ్డ మామ రాజయ్యను మెరుగైన వైద్య సేవల కోసం జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు. నిందితుడు ప్రస్తుతం పరారీలో ఉన్నాడని, అతను ఆచూకీ కోసం గాలిస్తున్నామన్నారు. శవాన్ని పోస్టుమార్టం



నిమిత్తం ఆలేరు సివిల్ ఆసుపత్రికి తరలించారు. . వ ు ృ త ు ని క ు వ ా ెం ్త ెం ట వ ు ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. సంఘటన స్థలాన్ని డిసిపి ఆకాంక్ష యాదవ్ , సిఐ శంకర్ గౌడ్ చేరుకొని దర్యాప్తును ప్రారంభించారు.

## జోరుగా నల్లమట్టి రవాణా....



*చింతపల్లి,18మే,ప్రభాతవార్త:*

హైద్రాబాద్,నాగార్జున సాగర్ రాష్ట్ర రహదారిపై గత రెండు రోజులనుండి నల్లమట్టి రవాణా రాత్రి పగలు తేడా లేకుండా జోరుగా సాగుతోంది.దేవరకొండ మండలం పర్వతాలు చెరువు నుండి అనుమతుల పేరుతో తెల్లవారుజామున 5 గంటలనుండి మద్యరాత్రి 3 గంటల వరకు చింతపల్లి మండల పరిధిలోని కుర్మేడు,గొల్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన ఇటుక బట్టీలకు జోరుగా నల్లమట్టి టిప్పర్లద్వారా తరలిస్తున్నారు.ప్రభుత్వ అనుమతుల ప్రకారం ఉదయం 9గంటలనుంచి సాయంత్రం 5 గంటల వరకే తరలించాలని నిబంధనలు ఉన్నప్పటికీ, మైనింగ్,ఐబి అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా రాత్రి పగలు నల్లమట్టి తరలిపోతుందని పలువురు ఆరోపిస్తున్నారు.పరిమితికి మించి వాహనాలలో నల్లమట్టి తరలిసున్నా,ఆర్టిఏ,పోలీస్ అధికారులు స్పందించకపోవడం శోచనీయం.

## యువత క్రీడలపై దృష్టి పెట్టాలి



*గరిడేపల్లి మే 18 ప్రభాతవార్త :*

క్రీడలతో శారీరిక దారుఢ్యమే కాక మానసిక పరిపక్వత చెందే అవకాశం ఉంటుందని హుజూర్నగర్ సిఐ చరమందరాజు పేర్కొన్నారు. మండలంలోని కీత వారి గూడెం గ్రామంలో కార్తీక్ మెమోరియల్, ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి మెగా క్రికెట్ పోటీలను ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో ఆటల పోటీలు నిర్వహించడం ద్వారా యువకుల మధ్య సత్సంబంధాలు ఏర్పడటమే కాకుండా నలుగురు వ్యక్తుల ఆలోచనలు పంచుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. వేరువేరు గ్రామాల నుంచి పదిమంది యువకులు కలిసి ఆటలు పోటీల్లో పాల్గొనేందుకు రావడం ద్వారా వారి మధ్య మంచి వాతావరణం ఏర్పడటమే కాకుండా నాయకత్వ లక్షణాలు పెరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. నేటి యువత సెల్ ఫోన్ లో ఆటలాడుతున్నారే తప్ప ప్రత్యక్షంగా ఆటలు ఆడటం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. యువత సెల్ ఫోన్ లో ఆటలు ఆడకుండా ప్రత్యక్షంగా ఆటల పోటీల్లో పాల్గొనాలని, ప్రతిరోజు ఒక గంట సమయం ఆటలు ఆడేందుకు కేటాయించాలని ఆయన సూచించారు. ఆటలు ఆడటం ద్వారా మానసిక ఉల్లాసమే కాకుండా సృజనాత్మకమైన శక్తి కూడా పెరుగుతుందని దీనిని దృష్టిలో పెట్టుకుని నేటి యువత ఆటలపై ఆసక్తిని పెంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో గరిడేపల్లి ఎస్సై చలి కంటి నరేష్, శిక్షణ ఎస్ఐ సురేష్ రెడ్డి, రాయినిగూడెం సహకార సంఘం చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చింతకాయల సైదులు తో పాటు క్రీడా నిర్వాహకులు పాల్గొన్నారు.

## పంతంగి టోల్‌గేట్ వద్ద గోవులను అక్రమంగా తరలిస్తున్న వాహనం పట్టివేత



*చౌటుప్పల్, మే 18 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌గేట్ వద్ద డిసిఎం వాహణంలో అక్రమంగా గోవులను తరలిస్తున్న వాహనాన్ని విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దల్ కార్యకర్తలు పట్టుకుని పోలీసులకు అప్పగించిన సంఘటన ఆదివారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పిఠాపురం సంత నుంచి హైద్రాబాద్‌కు తరలిస్తున్న వాహనాన్ని టోల్‌గేట్ వద్ద పట్టుకున్నారు. డిసిఎం డ్రైవర్ రమావత్ శరత్‌కుమార్, క్లీనర్ దాసరి భగవాన్‌లను అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన బాటిలో 16 ఆవులు, 12 ఎద్దులు ఉన్నాయని తెలిపారు. పట్టుబడిన వాటిని జియాగూడ గోశాలకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## మాజీ కౌన్సిలర్ గురవయ్య ఆకస్మిక మృతి

*హుజూర్ నగర్ టౌన్, మే 18, ప్రభాతవార్త :*



హుజూర్ నగర్ పట్టణానికి చెందిన మాజీ పిఎస్ఎస్ వైస్ చైర్మన్, తాజా మాజీ కౌన్సిలర్ ఎరగాని గురువయ్య గౌడ్ శనివారం రాత్రి చికిత్స పొందుతూ హైదరాబాదులో ఒక ప్రైవేట్ ఆసుపత్రి లో మృతి చెందారు మూడు రోజుల క్రితం బీపీ పెరిగి బ్రెయిన్ స్ట్రోక్ రాగా మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలించి సర్జరీ చేయగా మూడు రోజుల తర్వాత ఆరోగ్య విషమించి చనిపోయినట్లు బంధువులు తెలిపారు. గురువయ్య కు ఇద్దరు కుమారులు కాగా పెద్ద కుమారుడు ఎరగాని నవీన్ ఇటీవల ప్రకటించిన గ్రూప్ వన్ ఫలితాల్లో సెలెక్ట్ అయి పోస్టింగ్ కోసం ఎదురుచూస్తు న్నారు. గురవయ్య అకస్మాత్తుగా మృతి చెందిన పట్ల పలువురు కాంగ్రెస్ ఇతర నాయకులు ఆయన నివాస గృహానికి వెళ్లి పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించా రు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి సి రాష్ట్ర కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీ రు మల్లికార్జున రావు, మాజీ మున్సి పల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, ఎరగాని శ్రీనివాస్ గౌడ్,మాజీ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, మన్సూర్ అలీ, ఐల వెంకన్న గౌడ్, సైదా మేస్త్రి, రామిశెట్టి శ్రీనివాస్, అజీష్ పాషా కోలపూడి యోహాన్, లచ్చుమల్ల నాగేశ్వరరావు గౌడ సంఘ నాయకులు బెల్లంకొండ అమర్, వల్లపుదాసు కృష్ణ గౌడ్, చిరంజీవి,సత్యనారాయణ గౌడ్, బెల్లం కొండ గురవయ్య గౌడ్, ఎరగాని గురవయ్య గౌడ్, మేళ్లచెరువు ము క్కంటి ఇతర పార్టీల నాయకులు పాల్గొన్నారు

# నేరాలు-దారుణాలు

## పాము కాటుతో వృద్ధురాలు మృతి

*భీమదేవరపల్లి మే 18 ప్రభాతవార్త:*

మల్లారం గ్రామంలో పాముకాటుతో వృద్ధురాలు మృతి చెందింది. స్థానిక ఎస్సై సాయి బాబు తెలిపిన వివరాల ప్రకారం మల్లారం గ్రామానికి చెందిన భూపతి కమలమ్మ (72) ఈనెల 17 శనివారం రోజు సాయంత్రం తన ఇంట్లో బీరువాలో బట్టలు తీస్తుండగా బీరువా కింద ఉన్న విష సర్పం ఎడమ కాలపై కాటు వేయగా గుర్తురాల కొడుకు చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం కు తరలించి గా చికిత్స పొందుతూ రాత్రి 8 గంటలకు మృతి చెందిందని కుమారుడు భూపతి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

## బేరువాడవాసి అనుమానాస్పద మృతి

*కేసముద్రం, మే 18, ప్రభాతవార్త*

మండలంలోని బేరువాడ గ్రామానికి చెందిన గుగులోతు వినోద్‌కుమార్(23) ఆదివారం హైదరాబాద్‌లో అనుమానాస్పదస్థితిలో మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బేరువాడకు చెందిన గుగులోతు వెంకన్న, సరోజ దంపతుల కుమారుడు వినోద్‌కుమార్ బిటెక్ పూర్తి చేసి తన స్నేహితులతో హైదారాబాదులో ఉంటున్నాడు. అక్కడ ముషిరాబాద్ ప్రాంతంలోని గాంధీనగర్‌లో ఒక ఇల్లు అద్దెకు తీసుకొని ఉంటూ ఉద్యోగ ప్రయత్నాలు చేస్తున్నాడు. అతనితో పాటు రూమ్‌లో ఉండే మిగతా స్నేహితులు రెండు రోజుల క్రితం వారి స్వస్థలానికి వెళ్లగా వినోద్ ఒక్కడే రూంలో ఉన్నాడు. కాగా వినోద్ తల్లిదండ్రులు శనివారం నుండి ఫోన్ చేస్తుంటే స్పందించకపోవడంతో అనుమానంతో సమీపంలోని బంధువులకు సమాచారమిచ్చారు. వారు ఆదివారం ఉదయం వినోద్ అద్దెకుంటున్న ఇంటికి వెళ్లి చూడగా అతను గదిలో అనుమానాస్పద స్థితిలో మృతి చెంది ఉన్నట్లు తెలిపారని తల్లిదండ్రులు తెలిపారు. వినోద్ మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు.

## నిప్పంటుకొని జామాయిల్ తోట దగ్ధం

*పర్వతగిరి, మే 18, ప్రభాతవార్త*

నిప్పంటుకొని జామయిల్‌తోట దగ్ధమైన సంఘటన మండలంలోని కల్లెడ



గ్రామ శివారులో ఆదివారం నెలకొంది. గ్రామానికి చెందిన కురిమిల్ల సోమేశ్వరరావుకు చెందిన జామయిల్‌తోట నిప్పంటుకొని దగ్ధమయింది. పక్కన ఉన్న రైతు వరి కొయ్యలు అంటుపెట్టారు. దీంతో అక్కడ ఉన్న జామాయిల్ తోట దగ్ధమైంది. 15 ఎకరాల జామాయిల్ తోట ఉండగా 12 ఎకరాలు పూర్తిగా దగ్ధమైంది. సుమారు 20 నుండి 30 లక్షల వరకు నష్టం జరిగింది.

## విద్యుత్ ఘాతానికి గుర్రై రెండు ఎద్దులు మృతి

*.నూతనకల్..మే 18 ప్రభాత వార్త.*

.విద్యుత్ ఘాతానికి గుర్రై రెండు ఎద్దులు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని యడవల్లి గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది.బాధిత రైతులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం యడవెల్లి లోని ఏనెకుంటలో మేతకు వెళ్లిన మున్న గంగమల్లు, భయ్య గంగయ్య లకు చెందిన చెరొక ఎద్దు ఒక్కసారిగా పొట్లాడుకోవడంతో ప్రమాద వశా త్తు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కు తగలడంతో విద్యుత్ ఘాతానికి గుర్రై రెండు ఎద్దులు అక్కడికక్కడే మృతి చెందినట్లు వారు తెలిపారు. వీటి విలువ 1,50,000 రూపాయలు ఉంటుందని ఆర్థికంగా నష్టపోయిన రైతు కుటుంబాలకు ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని భాదిత రైతులు ప్రభుత్వాన్ని కోరారు.

కాటారం వార్త

# మే 20 న సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయండి

## స్వామివారిని దర్శించుకున్న పుష్పగిరి పీఠాధిపతులు

కాళేశ్వరం, మే 18, ప్రభాతవార్త



కాళేశ్వరం ముక్తేశ్వర స్వామివారిని పుష్పగిరి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద విద్యాశంకర భారతీ మహాస్వామి వారు పుష్కర స్నానం ఆచరించి కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని దర్శించుకు న్నారు. ఈసందర్భంగా భక్తులకు ఆశీర్వచనం అందచేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఆర్జేసి రామ కృష్ణారావు, ఈఓ మహేష్, ఆలయ చైర్మన్ మోహన్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లి రాక

తల్లాడ, మే 18, ప్రభాతవార్త

మండల పరిధిలోని కుర్నవల్లిలో సోమవారం సాయంత్రం సిపిఎం పార్టీ వ్యవస్థాపకుల్లో ఒకరైన లోక్‌సభలో తొలి ప్రతిపక్ష నాయకుడిగా హుందాగా వ్యవహరించిన పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లి హాజరు కానున్నట్లు మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు తెలిపారు. సుందరయ్య వర్ధంతి సాధారణమే అయిన రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లి తెలంగాణ సిపిఎం కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించాక తొలిసారిగా తల్లాడ మండలంకు రానుండటంతో ప్రత్యేకత సంతరించుకుంది. రెండు దశాబ్దాల క్రితం సిపిఎం పార్టీకి తల్లాడ కంచుకోటగా ఉన్న నేపథ్యంలో జాన్‌వెస్లి గతంలో తమ్మినేని చేపట్టిన జన చైతన్య యాత్రలో పాల్గొని ఆనాడు బీఆర్ఎస్ విధానాలపై దుమ్మెత్తి పోశారు. 2023 సంవత్సరంలో నల్ల చట్టాలపై కేంద్రం అనుసరించిన విధానాలను జాన్‌వెస్లి ప్రసంగించిన తీరు ఎంతగానో ఆకట్టుకుంది. సుందరయ్య వర్ధంతిని పురస్కరించుకుని కుర్నవల్లిలో ఏర్పాటు చేసే కార్యక్రమంలో సిపిఎం జన సమీకరణ చేసి జాన్‌వెస్లికి ఘన స్వాగతం పలికి ప్రత్యర్థి పార్టీలకు సవాల్ విసరడం కోసం చేస్తున్న కృషి ఎంత వరకు ఫలిస్తుందో వేచి చూడాల్సిందే..

## రైతుల పక్షాన నిలబడి గళమెత్తితే వ్యక్తిగత విమర్శలకు దిగితే సహించేది లేదు

**బిజెపి సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి నియోజకవర్గంలో ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యం, దీంతో రైతులు పడుతున్న ఇబ్బందులపై బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి రైతుల పక్షాన నిలబడి స్థానిక ఎమ్మెల్యేను, అధికార యంత్రాంగాన్ని ప్రశ్నిస్తే కొందరు కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యక్తిగత విమర్శలు, అనుచిత వ్యాఖ్యలకు దిగుతున్నారని, దీన్ని ఎంత మాత్రం సహించబోమని బిజెపి సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ హెచ్చరించారు. ఆదివారం పెద్దపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీజేపీ సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని పలు ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా జరగడం లేదని, కొనుగోలు చేసిన ధాన్యానికి గ్రేడింగ్ నిర్ణయించడంలో జాప్యం జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల తరపున సమస్యలను బీజేపీ నాయకుడు సురేష్ రెడ్డి ప్రస్తావిస్తే, వాటికి సరైన సమాధానం చెప్పకుండా వ్యక్తిగత దూషణలకు పాల్పడటం సరికాదన్నారు. ఎమ్మెల్యే,ప్రభుత్వ అధికారులు ప్రజలకు, రైతులకు జవాబుదారీగా ఉండాలని శ్రీనివాస్ హితవు పలికారు. సురేష్ రెడ్డి ఒక రైతుగా, ప్రజా సేవకుడిగా నిత్యం ప్రజల్లో ఉంటారని, ఆయన రాజకీయ ఎదుగుదలను జీర్ణించుకోలేని కాంగ్రెస్ నాయకులు అర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని శ్రీనివాస్ మండిపడ్డారు. అసత్య ఆరోపణలు, వ్యక్తిగత దూషణలను సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. తమ ధోరణి మార్చుకోవాలని కాంగ్రెస్ నాయకులకు రైతులు సూచించారు. ఈ సమావేశంలో తీగల అశోక్ గౌడ్, కాల్వల శ్రీనివాస్ రెడ్డి, కొల్లూరి సంతోష్, బొడ్డుపల్లి కుమార్, బొడ్డుపల్లి సంపత్, గాజా భాస్కర్ రెడ్డి, ఎర్రయ్య, యాతం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మే 20 న సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయండి

**భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై నిర్లక్ష్యం, కార్మికులకు భద్రతలేని బతుకులుగా పనులు, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు దుగ్గి చిరంజీవి.**

తాడ్వాయి ప్రభాతవార్త (మే18)




ఏజెన్సీ ప్రాంతమైన తాడ్వాయి మండలం కాటాపూర్ గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు చిట్టినేని శీను అధ్యక్షతన సమావేశం జరిగింది ఈసమావేశానికి ముఖ్యఅతిథులుగా దుగ్గి చిరంజీవి హజరైనారు తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం భవన నిర్మాణ కార్మిక సంఘం, హమాలీ సంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో మే 20 సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రక్షక చిరంజీవి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాల నుండి ప్రజా వ్యతిరేక కార్మిక,కర్షక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుంద ని కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోర్డులను తీసుకొచ్చే ప్రయత్నం చేస్తుందని, అదేవిధంగా వ్యవసాయ రంగాన్ని బడా పెట్టుబడిదారులకు అప్పగించే ప్రయత్నం చేస్తుంది అని, నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ పేరుతో ప్రభుత్వ రంగ సంస్థల అయినటువంటి రైల్వే, రోడ్డు, ఓడరేవులు, విమానాశ్రయాలను మొత్తం ప్రైవేటీకరణ చేస్తుంద ని అన్నారు అదేవిధంగా ఆదివాసి హక్కులను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తుందని, అటవీ సంరక్షణ సవరణ చట్టంతో పెసాచట్టంలో గ్రామసభను లేకుండా చేసిందని ఈ విధానంతో ఫిఫ్త్ షెడ్యూల్ ఏరియాలో ఉన్న ఖనిజ సంపదను దోచుకునే ప్రయత్నం చేస్తుందని ఆదివాసులకు ఎటువంటి హక్కులు లేకుండా చేసే ప్రయత్నం చేస్తుందని, చత్తిస్గఢ్ లో నాలుగు లక్షల 50 వేల ఎకరాలు పెట్టుబడిదారి వర్గానికి అప్పజెప్పి ఆపరేషన్ ఖగార్ పేరుతో అక్కడి ఆదివాసులను వెళ్లగొట్టి అక్కడ ఉన్న ఖనిజాలను దోచుకునే ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఆపరేషన్ కగార్ వెంటనే నిలిపివేయాలని మే 20 న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి.. ..తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు దుగ్గి చిరంజీవి తాడ్వాయివ మండలం కాటాపూర్ గ్రామంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం భవన నిర్మాణ కార్మిక సంఘం, హమాలీ సంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో మే 20 సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దుగ్గి చిరంజీవి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాల నుండి ప్రజా వ్యతిరేక కార్మిక,కర్షక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుంద ని కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోర్డులను తీసుకొచ్చే ప్రయత్నం చేస్తుందని, అదేవిధంగా వ్యవసాయ రంగాన్ని బడా పెట్టుబడిదారులకు అప్పగించే ప్రయత్నం చేస్తుంది అని, నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ పేరుతో ప్రభుత్వ రంగ సంస్థల అయినటువంటి రైల్వే, రోడ్డు, ఓడరేవులు, విమానాశ్రయాలను మొత్తం ప్రైవేటీకరణ చేస్తుంద ని అన్నారు అదేవిధంగా ఆదివాసి హక్కులను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తుందని, అటవీ సంరక్షణ సవరణ చట్టంతో శినీతి చట్టంలో గ్రామసభను లేకుండా చేసిందని ఈ విధానంతో ఫిఫ్త్ షెడ్యూల్ ఏరియాలో ఉన్న ఖనిజ సంపదను దోచుకునే ప్రయత్నం చేస్తుందని ఆదివాసులకు ఎటువంటి హక్కులు లేకుండా చేసే ప్రయత్నం చేస్తుందని, చత్తిస్గఢ్ లో నాలుగు లక్షల 50 వేల ఎకరాలు పెట్టుబడిదారి వర్గానికి అప్పజెప్పి ఆపరేషన్ ఖగార్ పేరుతో అక్కడి ఆదివాసులను వెళ్లగొట్టి అక్కడ ఉన్న ఖనిజాలను దోచుకునే ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఆపరేషన్ కగార్ వెంటనే నిలిపివేయాలని అన్నారు. మన హక్కులను కాపాడుకోవడానికి దేశవ్యాప్తంగా జరుగు సార్వత్రిక సమ్మె అందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాటాపూర్ భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శి రోజు సత్యనారాయణ, చిట్టినేని శ్రీను నా మని శంకర్, సత్యం ఆటో యూనియన్ మండల అధ్యక్షులు గాందెర్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు అన్నారు. మన హక్కులను కాపాడుకోవడానికి దేశవ్యాప్తంగా జరుగు సార్వత్రిక సమ్మె అందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాటాపూర్ భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శి రోజు సత్యనారాయణ, చిట్టినేని శ్రీను నా మని శంకర్, సత్యం ఆటో యూనియన్ మండల అధ్యక్షులు గాందెర్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు అదేవిధంగా వ్యవసాయ రంగాన్ని బడా పెట్టుబడిదారులకు అప్పగించే ప్రయత్నం చేస్తుంది అని, నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ పేరుతో ప్రభుత్వ రంగ సంస్థల అయినటువంటి రైల్వే, రోడ్డు, ఓడరేవులు, విమానాశ్రయాలను మొత్తం ప్రైవేటీకరణ చేస్తుంద ని అన్నారు అదేవిధంగా ఆదివాసి హక్కులను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తుందని, అటవీ సంరక్షణ సవరణ చట్టంతో శినీతి చట్టంలో గ్రామసభను లేకుండా చేసిందని ఈ విధానంతో ఫిఫ్త్ షెడ్యూల్ ఏరియాలో ఉన్న ఖనిజ సంపదను దోచుకునే ప్రయత్నం చేస్తుందని ఆదివాసులకు ఎటువంటి హక్కులు లేకుండా చేసే ప్రయత్నం చేస్తుందని, చత్తిస్గఢ్ లో నాలుగు లక్షల 50 వేల ఎకరాలు పెట్టుబడిదారి వర్గానికి అప్పజెప్పి ఆపరేషన్ ఖగార్ పేరుతో అక్కడి ఆదివాసులను వెళ్లగొట్టి అక్కడ ఉన్న ఖనిజాలను దోచుకునే ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఆపరేషన్ కగార్ వెంటనే నిలిపివేయాలని అన్నారు. మన హక్కులను కాపాడుకోవడానికి దేశవ్యాప్తంగా జరుగు సార్వత్రిక సమ్మె అందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాటాపూర్ భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శి రోజు సత్యనారాయణ, చిట్టినేని శ్రీను నా మని శంకర్, సత్యం ఆటో యూనియన్ మండల అధ్యక్షులు గాందెర్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు అన్నారు. మన హక్కులను కాపాడుకోవడానికి దేశవ్యాప్తంగా జరుగు సార్వత్రిక సమ్మె అందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాటాపూర్ భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శి రోజు సత్యనారాయణ, చిట్టినేని శ్రీను నా మని శంకర్, సత్యం ఆటో యూనియన్ మండల అధ్యక్షులు గాందెర్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు

# 28న తెలంగాణ ఉద్యమకారులకు ఘన సన్మానం

**- ఉద్యమకారులు భారీగా తరలి రావాలని పిలుపు**

ఓదెల, ప్రభాతవార్త:

ఓదెల మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 28న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో తెలంగాణ ఉద్యమ కారులకు ఘనంగా సన్మానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశా మని ఈ సందర్భంగా జిల్లాలో ఉన్న ప్రతి తెలంగాణ ఉద్యమ నాయకులు, నాయకు రాలు హాజరై విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి రాష్ట్ర మంత్రివర్యులు దూదిళ్ళ శ్రీధర్ బాబు , పెద్దపెల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణా రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ,ధర్మపురి శాసనసభ్యులు లక్ష్మణ్ కుమార్ , చెన్నూరు శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి ,పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ మరియు



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ తదితర ప్రముఖులు హాజరవుతారని అదేవిధంగా జిల్లాలో ఉన్న ఉద్యమకారులు భారీగా తరలి వచ్చి తమ ఐక్యతను తెలియజేయమని కోరారు జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీపి కబురు చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి , చర్లపల్లి సురేష్ గౌడ్ , పలకల నరసింహా రెడ్డి , నూతి శంకర్ ,కందుల అశోక్ ,పబ్బ తిరుపతి గౌడ్ , వేల్పుల కుమార్ , బూరుగుపల్లి పుల్లారెడ్డి , లక్ష్మయ్య పాల్గొన్నారు.

## 2025 మే 20 పోరాట దినం పాటించండి

### డిమాండ్ బ్యాడ్జెస్ ధరించి విధులకు హాజరు

### ఎస్ డబ్ల్యూ ఎఫ్ (సిఐటియు) ఎస్ డబ్ల్యు (ఐ ఎన్ టియుసి)

*మే 19, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

4 లేబర్ కోడ్ ల రద్దు చేయాలని, కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రైవేటీకరన విధానాలు విధానాడాలని తదితర 17 ముఖ్యమైన డిమాండ్ లు పరిష్కారంచాలన్న డిమాండ్స్ తో మే 20 న జరగాలిసిన జాతీయ సమ్మె ను దేశం లో ఉన్న పరిస్థితుల రీత్యా 2025 జులై 9 వతేది కి మార్పు చేస్తూ జాతీయ కార్మిక సంఘాలు నిర్ణయం చేయడం తో మే 20న సమ్మె కు వెళ్లడం లేదని, ఆ రోజున సమస్యలు పరిష్కారం కోరుతూ "పోరాట దినం " పాటించి, డిమాండ్ బ్యాడ్జ్ లు ధరించి విధులకు హాజరు కావాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) అధ్యక్షులు వీరాంజనేయులు, ప్రధాన కార్యదర్శి వి. ఎస్. రావు, స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఐఎన్ టియుసి) వైస్ చైర్మన్ బి. అబ్రహం, ప్రధాన కార్యదర్శి రీ. రాజిరెడ్డి లు ఒక సంయుక్త ప్రకటన ద్వారా తెలియచేసారు. జులై 9 సమ్మెకు దాదాపు 50 రోజుల సమయం ఉన్నదని, టిజిఎస్ ఆర్టిసి లో సమ్మె నోటీసు జారీ చేసిన సంఘాలే కాక మిగతా సంఘాలు కూడా ఈ సమ్మె లో భాగ స్వామ్యం అయేలా నిర్ణయం చేయాలనీ విజ్ఞప్తి చేశారు. జులై 9 సమ్మె మొత్తం కార్మిక వర్గం హక్కుల కోసం, రాజ్యాంగం రక్షణ కోసం, 8 గంటల పనిని పరిరక్షి ంచు కోవడం కోసం, ట్రేడ్ యూనియన్ ల ను కాపాడుకోవడం కోసం, కార్మికులను బానిసలుగా మార్చే విధానాలకు వ్యతిరేకంగా జరుగుతున్న దేశ వ్యాపిత సమ్మె అని అందులో ఆర్టీసీ కార్మిక సంఘాలు, కార్మికులు అందరు భాగస్వామి అయేలా ఆలోచించాలని వారు విజ్ఞప్తి చేసారు. మే 20 నాడు పోరాట ద్నిన పాటించాలని, ఆ రోజు ఈ క్రింద తెలిపిన డిమాండ్స్ తో ముద్రించిన బ్యాడ్జెస్ ను ధరించి విధులకు హాజరు కావాలని వారు కోరారు. అన్ని యూనియన్స్ వెనుక ఉన్నకార్మికులు ధరించేందుకు వీలుగా అల్ ఇండియా కో ఆర్డినేషన్ కమిటీ అఫ్ రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ !! ఆర్గనైజేషన్ పేరుతోనే బ్యాడ్జెస్ ముద్రిస్తున్నామని వారు తెలియచేశారు. డిమాండ్స్ :4 లేబర్ కోడ్లు రద్దు చేయాలిఎం వి యాక్ట్ 2019 లో సవరణ చేయాలిళిగిది లే బస్ ల కొనుగోలు, నిర్వహణ, ఆపరేషన్ చేసేలా విద్యుత్ బస్ ల విధానం మార్చాలివిద్యుత్ బస్ ల సబ్సిడీ, వయబిలిటీ గ్యాప్ ఫండ్ ఆర్టీసీ లకు ఇవ్వాలిమహాలక్ష్మి ్రసర్వీస్ లలో నగదు ఎక్కువ తేవాలని వేధింపులు ఆపాలిళిగిది కార్మిక సంఘాల పై ఆంక్షలు ఎత్తి వేయాలి2025 జులై 9 జాతీయ సమ్మె జయప్రదం చేయండిఅని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి ఎస్ రావు, స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కే. రాజ రెడ్డిలో తెలియజేశారు.




## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

### టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు

*ఐనవోలు, ప్రభాతవార్త*

క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసానికి దోహదప డతాయని తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ ..మార్నెనీ రవీందర్ రావు అన్నారు. ఆదివారం ఐనవోలు మండల కేం ద్రంలో యువత ఆధ్వర్యంలో నిర్వ హించిన ఐనవోలు క్రికెట్ ప్రీమియర్ లీగ్



ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైర్మ న్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లా డుతూ క్రీడలు శరీర దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగి స్తాయని, చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించ వచ్చునని, క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని తెలిపారు. అనంతరం ప్రథమ, ద్వితీ య ,తృతీయ స్థానంలో గెలుపొం దిన జట్టులకు చైర్మన్ నగదు ,షీల్డ్ లను అందజేశారు. ఈ కార్యక్రమం లో మాజీ దేవస్థాన చైర్మన్ ముని గాల సమ్మయ్య, మాజీ సర్పంచ్ జన్ను కుమారస్వామి, మండల నాయకులు డబ్బా శ్రీను, కొత్తూరు సునీల్, రాజిరెడ్డి నాయకులు పర మేష్, పల్లకొండ కుమార్, వర్ధన్నపేట మండల యూత్ అధ్యక్షులు భాను ప్రసాద్, పులి శ్రీనివాస్, వెంకట్ తది తరులు పాల్గొన్నారు.

## జిల్లా మహాసభలను విజయవంతం చేయండి.

### సిపిఐ పార్టీ మండల కార్యదర్శి బత్తిని సదానందం.

*శాయంపేట, మే 18, (ప్రభాతవార్త)*

ఈ నెల 26, 27 న జరిగే సిపిఐ పార్టీ జిల్లా 2 వ, మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి బత్తిని సదానందం




పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలో జిల్లా మహాసభల గోడపత్రికలను పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈ మేరకు సదానందం మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ పుట్టి నూరేండ్ల చరిత్రలో పేద ప్రజలకు అండగా నిలబడి ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమిస్తుందని పేర్కొన్నారు. ఈ నెల 26, 27 న హసన్ పర్తి కేంద్రంగా సిపిఐ జిల్లా 2 న జరగే మహాసభల్లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి అనుకారి అశోక్, నాయకులు ఎండీ అంకుషావలి, జోడు రాజేందర్, లక్ష్మీ ్మ, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## షైన్ ప్లే స్కూల్ ను ప్రారంభించిన ఎంపీ కడియం కావ్య

*ప్రభాత వార్త, (విద్యా విభాగం) హన్మకొండ, మే 18 :*

స్థానిక ఎక్సైజ్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన షైన్ ప్లే స్కూల్ ను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ కావ్య మాట్లాడుతూ చిన్నారులకు ఆట, పాటల ద్వారా విద్యా బుద్ధులు నేర్పించేవి, సృజనాత్మకతను జోడించిన పాఠశాలలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం గల బోధన, నిబద్ధత గల అధ్యాపక బృందంతో కూడిన స్కూల్లు హన్మకొండ లాంటి నగరంలో రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ ప్లే స్కూల్ అనతి కాలంలోనే వృద్ధి చెందాలని ఆకాంక్షి ంచారు. అనంతరం స్కూల్ నిర్వాహకులను ఎంపీ అభినందించారు.



## నాయిని టీం క్రికెట్ లీగ్ ను ప్రారంభించిన ఎంపి కావ్య

*ప్రభాతవార్త (విద్యా విభాగం) హనుమకొండ మే 18:*

స్థానిక ఆర్ట్స్ !! సైన్స్ కళాశాల, హనుమకొండ గ్రౌండ్స్ లో విశాల్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నాయిని టీ10 క్రికెట్ లీగ్ టోర్నమెంట్ ను సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి గారితో కలిసి



వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ కడియం కావ్య మ్యాచ్‌ను ప్రారంభించి క్రీడాకారులతో పరిచయం చేసుకుని కాసేపు సరదాగా క్రికెట్ ఆడి అందరినీ ఉత్సాహపరిచారు. సరదాగా క్రికెట్ ఆడి సందడి చెసిన వారితో వారిలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి తో పాటు, శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కె. ఆర్ నాగరాజు , రాంచందర్ నాయక్ ఉన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి , ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య , కూడా చైర్మన్ వెంకటరామిరెడ్డి , జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ మరియు స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వరం మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

*ప్రభాతవార్త సుబేదారి:*

హనుమకొండ ఎన్జీవోస్ కాలనీ లోని బాలయ్య హోటల్ కి సమీపంలో గల వరం మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని డాక్టర్ బి రాజేష్ ఎండి, డాక్టర్ ప్రిన్సీ ఎండి తోపాటు పలువురు వైద్య బృందం సమక్షంలో దేవన్నపేట గ్రామంలో ఉచిత గా వైద్య శిబిరాన్ని నిర్వహించి అవసరమైన పరీక్షలు చేసి ఆరోగ్యంపై తగు జాగ్రత్తలను ఎలా తీసుకోవాలో వివరంగా చెప్పారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలకు వరం హాస్పిటల్ నిర్వహించే సేవా కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉంచి 24 గంటలు అందుబాటులో ఉంటూ సేవానందిస్తామని వరం హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ బి రాజేష్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రజాప్రతినిధులతో పాటు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు




## క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ను ఆవిష్కరించిన విపుల్

*ప్రభాతవార్త నకిరేకల్ మే 17*

నకిరేకల్ లోజూన్ మొదటి తారీకున న జరగబోయే నకిరేకల్ నియోజకవర్గ శాసనసభ్యులు వేముల వీరేశం జన్మదినం సందర్భంగా నకిరేకల్ నియోజకవర్గ యువ నాయకులు వేముల విపుల్ కుమార్ ఆధ్వర్యంలో ఈనెల 20వ తారీకున నకిరేకల్ పట్టణంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి వేములస్ వాలీబాల్ ,కబడ్డీ,క్రికెట్ టోర్న మెంట్ సంబంధించిన పోస్టర్ ను అవిష్కరించిన,తెలంగాణ రాష్ట్ర బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య,నకిరేకల్ మున్సిపాలిటీ ్వచెర్మన్ చెవుగోని రజిత శ్రీనివాస్, మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గాజుల సుకన్య శ్రీనివాస్, వార్డ్ కౌన్సిలర్ ఘర్షకోటి,స్థానిక కౌన్సిలర్లు, నాయకులు లింగాల వెంకన్న, పన్నాల రాఘవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి మానవత్వం చాటుకున్న లిటిల్ సోల్జర్స్

*నకిరేకల్ .ప్రభాతవార్త .మే 18*

భూదాన్ పోచంపల్లికి చెందినచేరాల హిందూజా(20) లివర్ ఇన్ఫెక్షన్, కామెర్ల తో బాధపడుతుంది. నల్గొండ ఒక ప్రైవేటు హాస్పిటల్ లో చికిత్స పొందుతుంది. తండ్రి లక్ష్మి ్మ నారాయణ 2 సం.ల క్రితం మరణించాడు. నిరుపేద కుటుంబం. వైద్యానికి డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని నకిరేకల్ కి చెందిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ వారు ఆదివారం పాప చికిత్స పొందుతున్న హాస్పిటల్ వెళ్లి తల్లి మహేశ్వరి కి రూ.15,200 అందించి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మదేవర నరేష్, కర్నాటి నరేష్, బొజ్జ అనిల్ పాల్గొన్నారు. ఆ కుటుంబం లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ కు ధన్యవాదాలు తెలిపింది.

# అన్నదాత ఆవేదన

**ములుగు జిల్లాలో అకాల వర్షాలతో**
**ఆగమవుతున్న అన్నదాత**
**కోతల సమయంలో**
**వెంటాడుతున్న వర్షాలు**
**తడుస్తున్న వరి ధాన్యం**
**కాపాడుకుంటూ అరబెడుతున్న రైతులు**



*ములుగు, మే 18, ప్రభాతవార్త :*

ములుగు జిల్లాలో కురుస్తున్న అకాల వర్షాల కారణంగా అన్నదాతలు అతలాకుతులమవుతున్నారు. నిత్యం వర్షాలు కురుస్తూ రైతులను వెంటాడుతుండడంతో కోసిన వరి ధాన్యాన్ని కాపాడుకొనడంలో రైతులు నానావస్తులు పడుతున్నారు. ఈ పరిస్థితి ములుగు జిల్లా అంతట నెలకొనడంతో జిల్లా రైతాంగం తీవ్ర మానసిక వేదన చెందుతున్నారు. ములుగు జిల్లాలోని పలు మండలాలలో గత కొద్ది రోజులుగా కురుస్తున్న అకాల వర్షాల కారణంగా రైతాంగం వరి కోతలు కోస్తున్న సమయంలో తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. వెంకటాపూర్ మండలంలోని రామప్ప సరస్సు ఆయకట్టు పరిధిలో రైతులు సన్న ధాన్యం సాగు చేశారు. అలాగే గోవిందరావుపేట మండలంలోని లక్నవరం పరిధిలో సైతం రైతులు సన్నధాన్యం సాగు చేసి వరి కోతలకు వచ్చిన సమయంలో అకాల వర్షాలు కురుస్తున్నాయి. వారిపై కోతకు వచ్చి చేతికి అందిన సమయంలోనే ఇలాంటి పరిస్థితి నెలకొనడంతో అన్నదాతలు రాత్రింబవళ్ల ధాన్యం కాపాడుకోవడం కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కోతలకు వచ్చిన వారిపైర్లు కోద్దామనుకున్న రైతులకు వర్షాల కారణంగా నేల తడి ఆరక పోవడంతో వరి కోత మిషన్లు దిగబడుతుండడం కారణంగా కోతలు ఆలస్యం అవుతున్నాయి. ఈదురుగాలితోపాటు భారీ వర్షాలు కురుస్తుండడంతో వరి ధాన్యం నేలపాలవుతుందని రైతులు పేర్కొంటున్నారు. వర్షాలతో పాటు బలమైన ఈదురుగాలులు వస్తుండడంతో వడ్లపైన కప్పిన పరదాలు సైతం గాలికి కొట్టుకో కొట్టుకుపోతున్నాయి. ఉదయాన ఆరబోసుడు సాయంకాలం రాశులు చేసుడు..అకాల వర్షాల కారణంగా రైతులు కోసిన వరి ధాన్యాన్ని నిబంధనల మేరకు నిర్ణీత తేమశాతం వచ్చేందుకు ధాన్యం ఆరబోస్తు న్నారు. సాయంకాలం, రాత్రి అయ్యిందం టే, మేఘావృతమై వర్షాలు కురవడం రైతులు పరదాలు తీసుకెళ్లి ధాన్యం రాశులు చేసి రాశుల పైన కప్పుకునేందుకు శ్రమిస్తున్నారు. అయితే ప్రతిరోజు ఇదే పరిస్థితి నెలకొంటుండడంతో రైతులు సకుటుంబంగా ఉదయం పూట ధాన్యం ఆరబోసు కుంటూ సాయంత్రం అయిందంటే ధాన్యాన్ని రాశులుగా చేసుకుంటూ దానిపై పరదాలు కప్పుతున్నారు. జిల్లా అంతట ఇదే పరిస్థితి నెలకొనడంతో ప రదాలకు డిమాండ్ వచ్చింది. కొన్నిచోట్ల పరదాలు దొరకకపోవడంతో రైతంగం వేలాది రూపాయలు వెచ్చించి టర్పోలిన్ కవర్లు కొనుగోలు చేస్తున్నారు. రైతుల బాధలను అర్థం చేసుకొని ధాన్యం క్రయవిక్రయాల్లో చేయూతని అందించాలని అన్నదాతలు అధికారులను వేడుకుంటున్నారు.




## ప్రజాసేవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

*మంగపేట మే18, ప్రభాత వార్త.*

మంగపేట మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన ,మంగపేట మండలానికి రిపోర్టర్ బోడ ప్రవీణ్ తండ్రైన బోడ ఎర్ర సమ్మయ్య గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా ఆ విషయం తెలుసుకున్న ప్రజా సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గుడివాడ శ్రీహరి వారి ఇంటి వద్దకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి 2 వేల రూపాయలు, ఆర్థిక సహాయం,,25కేజీల బియ్యం అందజేసిన వారి కుటుంబ సభ్యులు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎగ్గడి అర్జున్,బీస సాంబయ్య, కూకట్ల శ్రీనివాస్, సాధనపల్లి రవి, బోడ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## అరచేతిలో గ్రామ వివరాలు

**గ్రామపంచాయతీ నిధులతో పారదర్శకత ఈగ్రామ్ స్వరాజ్ యాప్**

*గోవిందరావుపేట ప్రభాతవార్త*

పంచాయితీ నిధులు,ఆదాయ, వ్యయాల్లో పారదర్శకత పాటించేలా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ గ్రామ్ స్వరాజ్ యాప్ అందుబాటులోకి తెచ్చింది. పంచాయితీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులు, చేపట్టిన అభివృద్ధి పనులు, ఆదాయం, ఖర్చులు పంచాయితీ పద్దుల వివరాలను ఈ యాప్ లో నిక్షి ప్తం చేశారు. పంచాయితీ పద్దుల వివరాలు ఈ యాప్ లో ప్రజలు ఇంట్లో నుంచే తెలుసుకోవచ్చు. ఫోన్ లో ప్లే స్టోర్ లేదా యాప్ స్టోర్ నుంచి ఈ గ్రామ్ స్వరాజ్ యాప్ ను డౌన్ లోడ్ చేసుకోవాలి. మొదట రాష్ట్ర నీ ఎంపిక చేసుకోవాలి. జిల్లా పరిషత్ , మండల పరిషత్, గ్రామ పంచాయితీ ఎంపిక చేయవలసి ఉంటుంది. గ్రామ పంచాయితీని ఎంపిక చేసిన తర్వాత ఆర్థిక సంవత్సరం ఎంపిక చేశాక 13,14వ ఒక ఆర్థిక కమిషన్ నిధులు, పనుల వివరాలు వంటివి కనిపిస్తాయి. పంచాయితీలకు సంబంధించిన వివరాలు కాకుండా పాలకవర్గాల వివరాలు, రిజర్వేషన్ అటువంటి ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చు. పారదర్శకత పాటించేలా... గ్రామాల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని నిధులు కేటాయిస్తాయని, కేటాయించిన నిధుల ఏ ఏ అభివృద్ధి పనులు చేపడుతున్నారు. ఏ ఏ పనులకు ఎంత నిధులు ఖర్చు చేశారు. పనులు ఏఏ దశలో ఉన్నాయి. అన్ని వివరాలు అన్నింటిని ఈ యాప్ ద్వారా పరిశీలించవచ్చు. ఈ యాప్ ను ప్రజలు పరిశీలిస్తుండడంతో పంచాయతీ నిధులు, పాలకవర్గాలు, అధికారులు ఎలాంటి అవకతవకలు పాల్పడకుండా కేటాయించి ఖర్చు చేస్తారు. అభివృద్ధి కార్యక్రమాల వివరాలు, నిధులు, ఆదాయ, వ్యయాల ఖర్చులను ప్రతి ఒక్కరి తెలిసే లాగా పాలకవర్గాలు, అధికారులు పారదర్శకత పాటించేలా యాప్ మ్యాప్ ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

### అయిదు ప్రాంతాలలో ప్రాజెక్టుల

# నిర్మాణాలు చేపడితే అంతా సస్యశ్యామలం అవుతుంది

**సిపిఐ జిల్లా నాయకులు ఎండి**
**అంజద్ పాషా, జంపాల రవీందర్**

*ములుగు, మే 18, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రాజెక్టుల సందర్శన కార్యక్రమానికి సిపిఐ పార్టీ సంపూర్ణ మద్దతు తెపుతుంది. ములుగు జిల్లాలోని ములుగు మండలం లోని భోగ్గులవాగు వద్ద ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలి,గోవిందరావుపేట మండలం లోని మచ్చాపూర్ గ్రామానికి రామప్ప చెరువు నుండి జంగాలపల్లి ద్వారా రామస్వామి గుట్ట నుండి కాలువ తీసి గండికుంట చెరువుకు నీరు అందించాలని, తాడ్వాయి మండలం లోని నర్సాపూర్ వద్ద గల గౌరారం వాగు వద్ద, వాజేడు మండలంలో మోడికుంట వద్ద, అలాగే వెంకటాపురం మండలం లోని పాలెంవాగు ప్రాజెక్టు కాలువలు,ఈ ప్రాంతాలను సిపిఐ పార్టీ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో సందర్శించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని సిపిఐ సీనియర్ నాయకులు ఇంజం కొమురయ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ మంద సారంగపాణి గారు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యం.డి అంజద్ పాషలు మాట్లాడుతూ ములుగు ప్రాంతంలో వర్షాకాలంలో నీరు వృధాగా పోవుచున్నందున వర్షాలు తగ్గిన తరువాత పంటలు ఎండిపోయి రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన చెందారు. అందుకోసం పై ప్రాంతాలలో ప్రాజెక్టులు, డ్యాంలు, కాలువలు నిర్మాణాలు చేపట్టాలని అనేక పోరాటాలు చేసి అధికారులకు వినతిపత్రాలు కూడా అందచేయడం జరిగిందని అయినా పట్టించుకోక పోవడం వల్ల రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. అందుకోసం మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్, నీటిపారుదల శాఖ అధికారులు వెంటనే స్పందించి పై ప్రాంతాలలో నిర్మాణాలు చేపట్టాలని కోరారు. ఇంకా దేవాదుల ఎత్తిపోతల పథకం అన్ని చెరువులకు అనుసంధానం చేయాలని, అలాగే రంగాయ చెరువుకు వెలుతున్న కాల్వ ఏదుళ్ల చెరువు దగ్గర చెక్ పాయింట్స్ ఏర్పాటు చేస్తే అనేక గ్రామాలకు వేలాది ఎకరాలకు సాగునీరు అందుతుందని అన్నారు. కనుక రైతుల బాధలు గ్రహించి వెంటనే నిర్మాణాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సిపిఐ, రైతు సంఘం నాయకులు బండి నర్సయ్య, ముత్యాల రాజు, నారాయణ్ సింగ్,మంకిడి క్రిష్ణ, సమ్మయ్య, రామారావు, సాంబయ్య, నర్సయ్య, సమ్మక్క, నారాయణస్వామి, రాజేశ్వరరావు,ఎజ్జు కొమురయ్య, బండారి శ్రీనివాస్, ఆనందం, మద్దూరు రాజు, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



## టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోకుని కలిసిన శానబోయిన అశోక్

*ములుగు, మే 18, ప్రభాతవార్త :*



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ అలియాస్ ఐతును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ శ్రమశక్తి అవార్డు గ్రహీత, టీజీటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి శానబోయిన అశోక్ హనుమకొండలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన ములుగు జిల్లాలో మంత్రి సీతక్క చేపడుతున్న అభివృద్ధి పనుల గురించి ఐతు కు వివరించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ములుగు ప్రాంతంలో సీతక్క ఎంతగానో శ్రమిస్తుందని అన్నారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుండడంతో ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై నమ్మకం ఏర్పడిందని ఆయన తెలిపారు. పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క తో కలిసి పనిచేయడం సంతోషంగా ఉందని ఆయన ఈ సందర్భంగా అశోక్ కు తెలిపారు. రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక స్థానాలు గెలుపొందేందుకు మంత్రి సీతక్కతో కలిసి తాను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఈ సందర్భంగా గాజర్ల అశోక్ కు ఆయన వివరించారు.

# నాంచారమ్మకు మొక్కులు చెల్లించుకున్న భక్తులు

**తిరుగువారం భక్తుల సందడి**

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*



మండలంలోని రామానుజాపూర్ గ్రామం పంట పొలాల్లో ఉన్న ఎరుకల నాంచారమ్మ దేవాలయంలో ఆదివారం తిరుగువారం జాతర ఘనంగా జరిగింది. తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ఎరుకల నాంచారమ్మ ఉత్సవ కమిటీ చైర్మన్ లోకిని రాజు ఆధ్వర్యంలో నాంచారమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం లోకిని రాజు మాట్లాడుతూ.. ఈనెల 12 నుంచి వారం రోజులపాటు ఎరుకల నాంచారమ్మ జాతర వైభవంగా జరిగిందని, 2018 నుంచి ఎరుకల నాంచారమ్మ జాతర నిర్వహిస్తుండగా నాంచారమ్మ విగ్రహాన్ని వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య వైభవంగా ప్రతిష్టాపన చేశామని, నాలుగు రాష్ట్రాలకు చెందిన ఎరుకల కులస్తులతో పాటు వేలాది మంది భక్తులు తరలివచ్చారని, అనంతరం నాంచారమ్మ హుండి లెక్కింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం నాయకులు ఉత్సవ కమిటీ, డైరెక్టర్లు బిక్షపతి, సుభాష్, భాస్కర్, ఎల్లాస్వామి, బాబు, బంగారయ్య, సతీష్, గౌరవాధ్యక్షుడు సారయ్య, తదితరులు ఉన్నారు.

# చక్కెరతోగుప్రాజెక్టు పనులు ఏమైనట్లు,,!!

**పదేండ్లకాలంగా పట్టించుకోని మరమ్మత్తులు,**
**వృధాగపోతున్న ప్రాజెక్టునీళ్లు**
**సాగునీరు లేక వందలాది ఎకరాలు బీల్లు**
**సర్వే పనులు రైతులు, అధికారుల మధ్యసయెద్య కుదిరిందా?**

*తాడ్వాయి ప్రభాతవార్త మే(18)*

మండలంలోని బయ్యక్కపేట సమీపంలోని చక్కరతోగు ప్రాజొక్టు పనులు ఏమైనట్లు? అనేది ప్రశ్నార్ధకంగా మారింది. ప్రాజెక్ట మత్తడి,సరిగ్గాలేక నీళ్లన్ని వృదాగా పోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాకతీయరాజులు నిర్మించిన ఈ ప్రాజెక్ట చాలాకాలం దాకమంచిగానె ఉందన్నారు. ఈ 30 ఏండ్లకాలంగా ఈప్రాజెక్టును పట్టించుకోలేదు. రైతులు పలుదపాలుగా ప్రభుత్వం దృష్టికి తీసుకెల్లగా అదికారులు ఏమాత్రం కన్నెత్తిచూడలేదన్నారు. మంత్రిసీతక్క చొరవతో అదికారులు కదిలి ప్రాజెక్టును సందర్శించారన్నారు. మూడు,నాలుగుదపాలుగా



వస్తె రైతులతో కలసి ప్రాజెక్టును సందర్శించారు సర్వేకూడ చేపట్టారు. కానిపాతకాల్వచేస్తామని అధికారులు, కొత్తకాల్వచేయలని రైతునాయకులు, కుదరదని తెగేసిచేప్పారు, దీంతో పనులు పట్టింపులేకుండా గాలికొదిలేసినట్లుగా వదిలేశారనే ఆరోపనలు వస్తున్నాయి. మోత్తానికి వర్షాకాలం సమీపించింది. పనులుపడకేట్లేని రైతులు అంటున్నారు. కాకతీయరాజులు నిర్మించిన చక్కెరతోగు ప్రాజెక్టు అడవిలో గుట్టలమద్యలో ఉంది.దీనిని చూస్తె ఎవరైన ఆశ్చర్యపోవాల్సిదే అనిరైతులు అంటున్నారు. అడవిలోనుంచి ప్రాజెక్టులోకి వాగు ప్రవహింస్తుందన్నారు. కొన్నేండ్లుగా బయ్యక్కపేట భుములు సాగులేక బీల్లుగా ఉన్నాయి. పోలాలు సాగుబడితగ్గింది ,ఒకవైపు పనులులేవు, మరోకవైపున పంటలు పండటంలేదన్నారు సాగునీటి అదికారుల వివర!తక్కవనిదులతో ఆప్రాజెక్ట పనులు కావని, పెద్దమొత్తంలో నిదులు కావాలని ప్రాజెక్టును సందర్శించామని ఎం ఐ అదికారులు తెలిపారు ప్రాజెక్టపనులపై ప్రభాతవార్త పోన్ లో సంప్రదించగా డి ఈ సదయ్య , ఈ ఈ నారాయణ మాట్లాడారు .అగ్రిమెంట్ అయింది, టెండర్లు వారంలో పిలుస్తాము, పనులుచేసె కాంట్రాక్టర్ ముందుకొచ్చారని తెలిపారు. ఈపనులు పూర్తయితె గ్రామస్తు కళనెరవేరుతుందన్నారు. మాకు కూడపెద్దభాద్యతగా ఉంది. పనులతో సమస్యతీరుతుందన్నారు. ఈప్రాజెక్టు పనులు ఎప్పుడో కావలసినవన్నారు, గ్రామస్తులు, రైతుల్లో పట్టింపు లేక ఆలస్యం అయింది.




## హనుమాన్ స్వాముల నగర సంకీర్తన

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*



మండలంలోని ఆనందాపూర్ గ్రామంలో ఆదివారం హనుమాన్ భక్తులందరూ కలిసి నగర సంకీర్తన చేశారు. ఈ సందర్భంగా రామనామంతో, భక్తి పాటలతో, భజనలు చేస్తూ విధివిధుల్లో తిరుగుతూ రామనామాన్ని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్వాములు కందుకూరి రమేష్ చారి, హన్విక్ చారి, ముస్కమల్ల వేణు, రెడ్డి సంజయ్, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముదిరాజులకు రిజర్వేషన్లను తక్షణమే అమలు చేయాలి

**మేపా రాష్ట్ర, జిల్లా నాయకులు**

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*



మండల కేంద్రంలోని వైకుంఠ దర్శిని హోటల్ లో ఆదివారం మేపా వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ సారధ్యంలో ముదిరాజు సింహ గర్జన చైతన్య ర్యాలీ లో భాగంగా ముదిరాజు సింహ గర్జన చైతన్య ర్యాలీ పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం ములుగు జిల్లా అధ్యక్షులు వీరబోయిన రాజేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశంలో రాష్ట్ర, జిల్లా నాయకులు మాట్లాడుతూ.. ముదిరాజుల చిరకాల కోరిక అయిన బీసీ డి నుండి బిసి ఏ కు రిజర్వేషన్లను తక్షణమే ప్రభుత్వం అమలు చేయాలని, 18 సంవత్సరాలు నిండిన ముదిరాజు మత్స్యకారులను విస్తీర్ణంతో సంబంధం లేకుండా సభ్యత్వం కల్పించాలని, ప్రతి సంవత్సరం ముదిరాజ్ కార్పొరేషన్ కు 1000 కోట్ల నిధులు అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న ఇన్సూరెన్స్ లను ఎలాంటి షరతులు లేకుండా విడుదల చేయాలని, ప్రతి జిల్లాకు ముదిరాజులకు హాస్టల్స్ నిర్మించాలని, ప్రతి సొసైటీకి కమ్యూనిటీ హాల్ నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈనెల 25న వెంకటాపూర్ లో జరగబోయే ముదిరాజుల సింహగర్జన ర్యాలీకి స్వచ్ఛందంగా ప్రతి గ్రామాల నుండి తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు అశోక్, కోశాధికారి మధుసూదన్, సంస్కృతిక విభాగం అధ్యక్షులు మల్లికన్న, వెంకన్న, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు, దేవేందర్, వెంకన్న, వీరన్న, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.




## మీసేవలో కొత్తగా ఇన్సూరెన్స్, కొరియర్ సర్వీసులు

**ఈడిస్ట్రిక్ట్ ములుగు జిల్లా మేనేజర్ దేవేందర్**
**మండలాల వారీగా ఆధార్ నమోదు**
**కేంద్రాల పెంపునకై చర్యలు**
**అధిక రుసుము వసూలు చేస్తే చర్యలు తప్పవు**
**ధరల పట్టిక అందరూ మీసేవ కేంద్రంలో ఏర్పాటు చేయాలి**
**మీసేవ, ఆధార్ సాంకేతిక సమస్యలపై ఆరా**

*ములుగు, మే 18, ప్రభాతవార్త :*



ఈడిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ మాట్లాడుతూ త్వరలోనే మీసేవలో కొత్తగా ఇన్సూరెన్స్, కొరియర్ సర్వీసులు మరియు బ్యాంక్ ఆధారిత కస్టమర్ సర్వీస్ లను పొందుపరచనున్నామని తెలిపారు.మళ్ళీ మీసేవ లకి మంచి రోజులు రాబోతున్నాయని , కొత్త సర్వీసులపై అవగాహన కల్పించారు .మీసేవ అంటే ఒక బ్రాండ్ అని దానిని చెడగొట్టేలా ఎవరు వ్యవహరించకూడదని అన్నారు. కొంతమంది మీసేవ నిర్వాహకులు ఫిక్స్డ్ రేటు కంటే ఎక్కువ రుసుము వసూలు చేస్తున్నారని మా దృష్టికి వస్తే అట్టి మీసేవ సెంటర్ పైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రతి మీసేవ సెంటర్లో మీసేవ సర్వీసుల ధరల పట్టిక కలర్స్, తగిన ప్లెక్సీలు మీ సేవలో, పవర్ బ్యాక్అప్, కుర్చీలు, పరిష్కారం కాల్ సెంటర్ 1100, ఈడిఎం, తాహసిల్దార్ మొబైల్ నెంబర్ తప్పకుండా డిస్ప్లే లో పెట్టాలని తెలిపారు.ఆధార్ సెంటర్ ను తప్పకుండా గవర్నమెంట్ ప్రిమిసెస్ లోనే నడపాలని తెలిపారు. మీసేవ అప్లికేషన్స్ చేసేటప్పుడు తప్పులు లేకుండా చేయాలని, చిన్న చిన్న తప్పుల వలన ప్రజలు ఆఫీసుల చుట్టూ తిరగ వలసి వస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టి జి టి ఎస్ మేనేజర్ విజయ్, టీజీ ఆన్లైన్ మేనేజర్ రాకేష్ పాల్గొన్నారు.

## మల్లికార్జున రైస్ మిల్లు పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి

**ఎంసీపీఐయు పార్టీ అనుబంధ రైతు సంఘం**

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*



మండలంలోని ఇంచెంచెర్వుపల్లి గ్రామంలో ఉన్న ఐకెపి ఆధ్వర్యంలో ఝాన్సీ వివో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ఎంసీపీఐయు పార్టీ అనుబంధ రైతు సంఘం నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను అడిగి తెలుసుకోగా.. ఒక క్వింటాకు 5 కిలోల తరుగు పేరుతో వరి ధాన్యాన్ని రైస్ మిల్లు దిగుమతి చేసుకకుంటున్నారని అన్నారు. ఈ సందర్భంగా అఖిల భారత కిసాన్ ఫెడరేషన్ స్టేట్ కోశాధికారి గుండెబోయిన చంద్రయ్య మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం తరుగు పేరుతో ధాన్యం కట్ చేయద్దని, తగిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఆదేశాలను బేఖాతరు చేస్తూ మల్లికా రైస్ మిల్లు యజమాని క్వింటాకు 7 కిలోలు కట్ చేస్తున్నారని, ఒక బస్తా 40 కిలోల వేటుకు కాంట వేసే సమయంలో ఒక కిలో వేటు హమాలీలు తీస్తున్నారని, అదనంగా 5 కిలోలు అంటే సుమారు 7 కిలోలు కట్ చేస్తున్న మిల్లు యజమాని రైతుల దోపిడిని అరికట్టడంలో విజిలెన్స్ అధికారులు, సివిల్ సప్లై అధికారులు విఫలం చెందారని అన్నారు. ఈ దోపిడిని అరికట్టాలంటే ప్రభుత్వం ప్రతి రైస్ మిల్లు వద్ద ఒక అధికారిని అన్లోడ్ సమయంలో ఇచ్చే చిట్టి పరిశీలించి ఆన్లైన్ చేయాలని, అప్పుడే దోపిడీ నివారించవచ్చని అన్నారు. ప్రభుత్వం ఆదేశాలను బేఖాతరు చేసిన మల్లికా రైస్ మిల్లు యజమానిపై చీటింగ్ క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రాస రాజన్న, కామ రవి, ఉప్పనూతుల సంజీవయ్య, భానోత్ సక్రు నాయక్, లావిడియా శామల్ నాయక్, బండి నర్సయ్య, చెవుల శ్రీను, నరీవుల రాజు, రైతులు పాల్గొన్నారు.

## టిటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ గుండెపోటుతో మృతి

*ములుగు, మే 18, ప్రభాత వార్త :*



ములుగు జిల్లా తెలంగాణ టీచర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కూర గట్ల రవీందర్ ఆదివారం సాయంత్రం గుండెపోటుతో మరణించారు. కన్నాయి గూడెం మండల కేంద్రానికి చెందిన రవీందర్ చింతగూడెం ప్రాథమిక పాఠశాలలో ఎల్ఎఫ్ఎల్ హెడ్మాస్టర్ గా విధులు నిర్వహిస్తూ విద్యార్థుల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారు. అటు విద్యార్థులను తీర్చిదిద్దడంతో పాటు ఉపాధ్యాయ సంఘం పక్షాన జిల్లా నాయకునిగా పనిచేస్తూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఆయన శ్రమించారు. ఆయన మృతి పట్ల తెలంగాణ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎండి సర్వేర్ అహ్మద్, నాయకులు సతీష్ తదితరులు తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## భక్తుల రద్దీ పెరుగుతున్న వేళ అదనంగా చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలి

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

కాళేశ్వరం, మే 18, ప్రభాతవార్త



భక్తుల రద్దీ పెరుగుతున్న సందర్భంగా అదనంగా చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. ఆదివారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సరస్వతి ఘాట్, భక్తులు పుణ్యస్నానాలు ఆచరించు త్రివేణి సంగమం, ఆరోగ్య శిభిరం, కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవాలయం, పుష్కర విధులు నిర్వహించు సిబ్బందికి ఏర్పాటు చేసిన భోజన శాల తదితర ప్రాంతాలల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోజు రోజుకు భక్తుల రద్దీ పెరుగుతున్నదని, రేపటి వరకు అదనంగా చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలని పీఆర్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పుష్కర స్నానానికి భక్తులు వెళ్లేందుకు అదనంగా తాత్కాలిక రహదారి వేయాలని తెలిపారు. భక్తులు వ్యర్థాలు వేసేందుకు అదనంగా డస్ట్ బిన్స్ ఏర్పాటు చేయాలని డిపిఓ ను ఆదేశించారు. ఈ సందర్భంగా భక్తులను ఏర్పాట్లు అడిగి తెలుసుకున్నారు. సంగమ ప్రాంగణం మొత్తం డర్టీగా ఉందని, సాయంత్రం మళ్ళీ వస్తాను అప్పటీ వరకు మొత్తం పరిశుభ్రం చేయాలని ఆదేశించారు. సంగమ ప్రాంతంలో అపరిశుభ్రత లేకుండా ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగించి పరిశుభ్రం చేయాలని స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్, డిపిఓకు వాకిటాక్ ద్వారా సూచించారు. పారిశుధ్యం అధ్వాన్నంగా ఉందని అదనపు సిబ్బంది ఏర్పాటు ద్వారా వ్యర్థాలను తొలగించాలని మళ్ళీ వస్తాను మార్పు రాకపోతే చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. భక్తుల రద్దీ పెరుగుతున్నదని దేవస్థానంలో స్వామి దర్శనానికి క్యూ లో ఉన్న భక్తులను దర్శనానికి ఎంత సమయం పడుతుందని అడిగి తెలుసుకున్నారు. భక్తులకు దర్శనం త్వరగా అయ్యేలా చూడాలని దేవస్థానం సిబ్బందిని ఆదేశించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు మంచినీళ్లు అందించాలని సూచించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. భద్రత, శుభ్రత, ట్రాఫిక్ నియంత్రణ, తాగునీరు, పారిశుద్ధ్య కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.

## కాలేశ్వరంలో భక్తి రసం

### ఆధ్యాత్మిక ప్రవచనాలు ప్రారంభం

కాళేశ్వరం, మే 18, ప్రభాతవార్త

శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో ఆదివారం సాయంత్రం భాగవత భక్తి రసం ఆధ్యాత్మిక ప్రవచనం ప్రారంభం అయినట్లు తెలిపారు. శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి ఆలయంలో పుష్కరాల సందర్భంగా ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాని అన్నారు. ఆదివారం నుండి మూడు రోజుల పాటు ప్రసిద్ధ ఆధ్యాత్మిక ప్రవచనకర్త, టీవీ జ్యోతిష్య శాస్త్ర ఆధ్యాత్మిక పండితులు శ్రీ పాలేపు చంద్రశేఖర శర్మ ప్రవచనాలు ప్రారంభమయ్యాయి."భాగవత భక్తి రసం" అనే అంశంపై ఆయన ప్రసంగిస్తూ, భక్తి మార్గం, ధర్మం, నైతిక విలువల ప్రాధాన్యతలపై శ్రద్ధాజనులకు లోతైన సందేశాలు అందించారు. దేవస్థాన ప్రాంగణంలో పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై ఈ ప్రవచనాన్ని ఆస్వాదించారు. ఆలయ అధికారులు, కమిటీ సభ్యులు ఈ కార్యక్రమ ఏర్పాట్లను సమర్థవంతంగా నిర్వహించారు. మరో రెండు రోజుల పాటు ఈ ప్రవచనాలు ప్రతిరోజూ సాయంత్రం నిర్వహించబడతాయని ఈఓ. మహేష్ తెలిపారు.



# సరస్వతి పుష్కరాలలో పోటెత్తిన భక్తులు

### జనసంద్రంగా మారిన కాళేశ్వరం దారులు, వాహనాలు కాళేశ్వరం వైపే.. శని, ఆదివారాలలో కొనసాగిన భక్తుల ప్రవాహం

కాళేశ్వరం, మే 18, ప్రభాతవార్త






నాలుగో రోజూ కాళేశ్వరం లో జరుగుతున్న సరస్వతి పుష్కరాలకు పోటెత్తిన భక్తుల ప్రవాహం పెరిగిపోయింది. పుష్కరాలకు తరలి వస్తున్న భక్తులు జనసంద్రంగా మారిపోయారు. కారులన్ని కాళేశ్వరం వైపే కొనసాగాయి. త్రిదళం త్రిగుణాకారం త్రినేత్రం చత్రియాయుధం త్రిజన్మ పాపసంహారం ఏకబిల్వం శివార్పణం...త్రిలింగ క్షేత్రం, త్రివేణి సంగమ తీరానికి భక్తుల రద్దీ కొనసాగుతోంది. సరస్వతి పుష్కరాల్లో 4వ రోజు ఆదివారం ఉదయం నుండే లక్షలాది మంది భక్తులు త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరించారు. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన భక్త జనం కాళేశ్వరం క్షేత్రానికి చేరుకున్నారు. శనివారం ట్రాఫిక్ జామ్ కావడంతో ఎదురైన ఇబ్బందులు తిరిగి పునరావృతం కాకుండా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టారు. దీంతో ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా వాహనాల రాకపోకలు సాగాయి. సైకత లింగాలు... సరస్వతి అంతర్వాహిని నది పుష్కరాలను పురస్కరించుకని భక్తులు త్రివేణి సంగమ తీరాన పుణ్య స్నానాలు ఆచరించారు. అనంతరం గంగమ్మ ఒడిలో జంగమయ్యను ఆరాధిస్తున్నారు. సైకత లింగాలను తయారు చేసుకున్న భక్తులు శివ నామస్మరణలో చేస్తూ భక్తిని చాటుకుంటున్నారు. నది తీరంలో పవిత్ర స్నానాలు ఆచరించిన తరువాత నదీ తీరంలోనే సైకత లింగాలను తయారు చేసి శివుడిని ప్రత్యేకంగా పూజించే ఆనవాయితీని పాటిస్తారు. అనంతరం త్రివేణి సంగమాన్ని పూజించి దీపారాధన చేసి గంగమ్మకు మొక్కులు తీర్చుకుంటున్నారు. ఆ తరువాత సరస్వతి ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన 17 అడుగుల ఏకాశిల సరస్వతి మాతను, శ్రీ కాళేశ్వర, ముక్తీశ్వర స్వామిని, శుభానంద దేవిని, సరస్వతి మాతను దర్శించుకుంటున్నారు. ఆధ్యాత్మికతతో ఉట్టిపడుతున్న త్రివేణి సంగమ తీరం ఆదివారం భక్తులతో కిక్కిరిసిపోయింది. మొంటెల వాయినం... పుష్కరుడు సంచరించే వేళ ముత్తయిదలు మొంటెల వాయినం మొక్కులు తీర్చుకుంటున్నారు. సుభాషిణీలకు సాంప్రాదాయ బద్ధమైన ఆచారంలో భాగంగా మొంటెల వాయినాలు ఇస్తూ దీర్ఘ సుమంగలిగా ఉండేలా దీవెనలు అందుకుంటున్నారు. ఏరియల్ సర్వే...త్రివేణి సంగమ క్షేత్రమైన కాళేశ్వరంలో భక్తుల రద్దీ కొనసాగుతున్న నేపథ్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హెలికాప్టర్ ద్వారా ఏరియల్ సర్వే నిర్వహించారు. గగనంలో సంచరిస్తూ నది తీరం, వాహనాలు రాకపోకలతో పాటు ఏర్పాట్లు తదితర సేవలను పర్యవేక్షి ంచారు.



# ధాన్యం కాంటాలు వేగవంతంగా చేయాలి

### -కలెక్టర్ సత్యశారద

చెన్నారావుపేట, మే 18, ప్రభాతవార్త



ఏమాత్రం జాప్యం లేకుండా ధాన్యం కాంటాలు వేగవంతంగా కొనసాగాలని జిల్లా కలెక్టర్ సత్యశారద అన్నారు. చెన్నారావుపేట మండలాన్ని కలెక్టర్ ఆదివారం ఆకస్మికంగ సందర్శించారు. మండలంలోని ముగ్ధుంపురం చెన్నారావుపేట, పాపయ్యపేట గ్రామాల్లో కొనసాగుతున్న ధాన్యం కేంద్రాలను పరిశీలించారు. ధాన్యం కేంద్రాలు ఎలా నిర్వహిస్తున్నారు. ఎలాంటి ఏర్పాట్లు ఉన్నాయి. అలాగే రైతులు పడుతున్న ఇబ్బందులు వంటి అనేక విషయాలను అడిగి తెలుసుకున్నారు.



కాగా మండలంలోని జల్లి గ్రామ సమీపంలోని రైస్ మిల్లు వద్దకు వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే ధాన్యం పొలాల నుండి కొనుగోలు కేంద్రాలకు చేరుకుందన్నారు. ఎక్కడ చూసిన ధాన్యం రాశులే అన్నాయన్నారు. మరోవైపు వాతావరణంలో మార్పులు అకాల వర్షాలు వస్తున్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ క్రమంలో ధాన్యం సేకరణ కాంటాలు, వేగవంతం చేయాలన్నారు. ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన రైతులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. రైతులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షించాలన్నారు. కాంటాలు కాగానే ధాన్యాన్ని నేరుగా మిల్లులకు తరలించాలన్నారు. హమాలీ కొరత లేకుండా చూసుకోవాలన్నారు. ధాన్యం తడువ కుండా తార్పలిన్ షీట్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. రోజువారిగా ధాన్యం సేకరణ వివరాలు తెలుపాలన్నారు. దీనిపై ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి అనురాధ, జిల్లా సహకార అధికారి నీరజ, పౌరసరఫరాల అధికారి కిష్టయ్య, జిల్లా మేనేజర్ సంధ్యారాణి, సొసైటి చైర్మన్ మురహరి రవి, చెన్నారావుపేట, అమీనాబాద్ సొసైటీల సీఈవోలు చిట్టె రవి, పులి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఏకపక్ష ధోరణిలో బిజెపి ప్రభుత్వం......

### ప్రజాస్వామ్య గొంతుకను నొక్కుతున్న కేంద్రం .........

### సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి.

*ప్రభాత వార్త ఎల్కతుర్తి..*

సిపిఐ ఎలుకతుర్తి మండలకేంద్రంలో పదవ మహాసభ కు కామర వెంకటరమణ మర్రి శ్రీనివాస్ మరిపెల్లి తిరుమల అధ్యక్షాతన ఈసమావేశం జరుగగా ... మహాసభ ప్రారంభ ముందు సిపిఐ సీనియర్ నాయకులు జెండాను తండ మొండయ్య ఆవిష్కరించగా ప్రజలు కళాకారులు అట పాటలతో కమ్యూనిస్టులు సభను ఏర్పాటు చేసుకున్నారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ నాయకులు చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ. కేంద్రప్రభుత్వ ఏకపక్ష ధోరణి పోతుందని కార్పొరేట్ కంపెనీలకు వత్తాసు పలుకుతూ లక్షల కోట్ల రూపాయలను రాయితీలు ఇస్తూ ప్రజల సంక్షేమంమును దెబ్బతీస్తుందని అన్నారు ప్రజల గొంతుకను అణిచివేస్తూ రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలను తుంగలో తొక్కుతూ రచయితలను కవులను కళాకారులను విద్యావేత్తలను అణిచివేస్తూ ప్రజాస్వామ్య న్ని మంటగలుగు తున్నార నీ అన్నారు కేంద్రంలో జాతీయవాదం పేరుతో హిందుత్వ ఏజెండాలో ముస్లిం క్రిస్టియన్లు కమ్యూనిస్టులపై విషం కక్కుతూ ప్రశ్నించే గొంతుకను నొక్కుతున్నార నీ వెంకట్ రెడ్డి సందర్భంగా అన్నారు నిరుద్యోగం ఆకలి దారిద్రం నిరంతరం పెరుగుతూ పేదలకు విద్య వైద్యం అందక ప్రజలు ఆందోళన కు గురవుతున్నార నీ కేంద్రం నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నారనీ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రజలను ఆదుకోవాలని పేదలు వేసుకున్న గుడిసెలకు ఇళ్ల స్థలాలు పక్కా ఇల్లు నిర్మించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి ఆదరి శ్రీనివాస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి రాములు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రే .లక్ష్మణ్ సిపిఐ జిల్లా జిల్లా సమితి సభ్యులు కామర వెంకటరమణ మర్రి శ్రీనివాస్ శనిగరపు రాజకుమార్ నిమ్మల మనోహర్ ఆరెపల్లి చంద్రమోళి గడ్డం రాజ నర్సు వేముల కుమారస్వామి పెన్ రెడ్డి మోహన్ రెడ్డి మర్రి విజయ్ మరి పెల్లి తిరుమల తదితర కమ్యూనిస్టు పార్టీ నాయకులు పాల్గొన్నారు




# కార్పొరేటర్ అరెస్టు అధికార దుర్వినియోగం..

### తూర్పులో కొనసాగుతున్న అక్రమ కేసులు అరెస్టులు..

### స్వపక్షం ప్రతిపక్షం తేడా లేకుండా అధికార దుర్వినియోగం..

### పార్టీ గెలుపుకు కారణమైన కార్పొరేటర్ పై అక్రమ కేసు..

### పార్టీలకు అతీతంగా బగ్గుమన్న ఉమ్మడి జిల్లా పద్మశాలి నేతలు

*వరంగల్ క్రైం మే 18 ప్రభాతవా*

వ్తరంగల్ తూర్పులో అధికార పార్టీ కాంగ్రెస్ కార్పొరేటర్ గుండేటి నరేందర్ అక్రమ అరెస్టు తూర్పు నియోజకవర్గంలో కలకలం సృష్టించింది. దశాబ్దాలుగా పార్టీవీడని నేతలపై తూర్పులో పార్టీ గెలుపుకు కారణమైన కార్పొరేటర్ పై అక్రమ కేసులు కొండా దంపతుల అహంకారం వర్గపోరుకు సజీవ సాక్ష్యంగా నిలుస్తోంది. ఓ.. బిసి నేత మరో బిసి నేతపై కవ్వింపు చర్యలకు పాల్పడడం అధికారులు, అధికార పార్టీ మంత్రికి సాధ్యంగా కనిపిస్తుంది. వరంగల్ తూర్పులో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరగా కొండా దంపతులు అనుచరగనం వర్గపోరుకు ఆజ్యం పోస్తున్నారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అక్రమ కేసులకు అండగా కొండా దంపతులకు అనుకూలంగా పోలీసులు నిలుస్తున్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయి. దశబ్దాలుగా పార్టీని నమ్ముకుని ఎన్నో ఆటుపోట్లకు ఏదురోడ్డి పార్టీకి అండగా నిలిచిన నాయకులపై సైతం అక్రమ కేసులు బానాయించడం పై స్వపక్షంలో విపక్షంలో ఆగ్రహ జ్వాలాలు రేకెత్తుతున్నాయి. ఆదివారం తాజాగా 20వ డివిజన్ కార్పొరేటర్ ఎన్నికల ముందు బిఆరెస్ నుండి కాంగ్రెస్ పార్టీ గూటికి చేరుకున్నాడు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొండా సురేఖ విజయానికి కార్పొరేటర్ సామాజిక వర్గం, వ్యక్తిగత ఇమేజ్ కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించింది. ఈ విషయం అధికార ప్రతీ పక్షాలు ఒప్పుకుని తీరాల్సిందేనని ముక్త కంఠంతో ఒప్పుకుంటున్నారు. ఉన్నట్టు ఉండి కార్పొరేటర్ అక్రమ అరెస్టు తూర్పు నియోజకవర్గంలో సంచలనం సృష్టించడం కొండా దంపతులకు రాష్ట్ర పార్టీకి తల నొప్పిగా మారింది. కార్పొరేటర్ పద్మశాలి సామాజిక వర్గం ఉమ్మడి జిల్లా నేతలు పార్టీలకు అతీతంగా పోలీస్ స్టేషన్ చేరుకోవడం కలకలం సృష్టించింది. సోమవారం బంద్ పిలుపునివ్వడం పార్టీలకు అతీతంగా ఖండంచడం కొండా దంపతులకు, పోలీసులకు తలనొప్పిగా మారింది. మహిళా బాలత్కారం కేసులో అరెస్టు చేసిన పోలీసులు ఇద్దరు సొంత పూచికత్తుపై విడుదల చేయడం హాస్యాస్పదంగా మారింది. గతంలో సొంత పార్టీ సీనియర్ కాంగ్రెస్ నేతలపై, డివిజన్ అధ్యక్షులపై పెట్టిన అక్రమ కేసులను చూసి పార్టీ నేతలు అబద్రత భావంలో పడుతున్నారని పార్టీ మేధావులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తక్షనమే చొరవ చూపి చర్యలు తీసుకోవలని పార్టీ సీనియర్ జూనియర్ నేతలు వేడుకుంటున్నారు.



# సిపిఐగోడపత్రిక ఆవిష్కరణ

*భీమదేవరపల్లి మే 18 ప్రభాత వార్త:*

మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూరులో సిపిఐ మహాసభల గోడపత్రిక ఆవిష్కరించారు. ఆదివారం రోజున అంబేద్కర్ చౌరస్తా వద్ద గోడ పత్రిక ఆవిష్కరించిన అనంతరం సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈనెల 26, 27న హసన్పర్తి మండల కేంద్రంలో సిపిఐ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంలో హనుమకొండ జిల్లా సమగ్ర అభివృద్ధికి ఉద్యమాలు ఏ విధంగా చేయాలో కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం దిశ నిర్దేశం చేస్తుందని పేర్కొన్నారు. కమ్యూనిస్టు పార్టీ గ్రామ గ్రామాన విస్తరించి భవిష్యత్తులో రాజకీయంగా బలోపేతం అయ్యేందుకు కృషి చేసేందుకు జిల్లా మహాసభలు వేదిక అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఆదరి రమేష్ జిల్లా సమితి సభ్యులు మంచాల రమాదేవి నాయకులు సుంచు కుమారస్వామి సంజీవరెడ్డి టేకుమట్ల కుమారస్వామి గూడ బాలరాజు ఖమ్మంపల్లి కిషన్ తుమ్మల మమత భాస్కర్ తదితరులు పాల్గొన్నారు



# దామెర లో ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు .....

### డప్పు సప్పులతో బయలుదేరిన భక్తులు..

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండలంలోని ధామెర గ్రామంలో పోచమ్మ తల్లి బోనాలను భక్తులు డప్పు సప్పులతో అమ్మవారి ఆశీస్సుల కోసం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ కోరిన కోరికలను తీర్చే అమ్మవారు ఆదివారం రోజున పోసవ్వ తల్లి బోనాలను ఏర్పాటు చేసుకోవడం ఆనవాయితీగా వస్తు నేడు అనగా సోమవారం రోజున బోనాలను ఏర్పాటు చేరుకొని దర్శనాల కోసం గౌడ కులస్తులు భక్తులు అమ్మవారి ఆశీస్సులు తీసుకొని మంగళవారం రోజున కోళ్ల మేకలను బలిచ్చి అమ్మవారి ఆశీస్సులు తీసుకుంటారని ఈ సందర్భంగా వారన్నారు. ఈ కార్యక్రమములో భక్తులు మంద. రమా దేవి తండ మొండయ్య ఉమ్మగోని ప్రభాకర్ పాటి భగవాన్ గౌడ్ తండ రమేష్ మొదలగు వారు ఉన్నారు...






# చల్లని కబురు..

### 27న కేరళను తాకనున్న నైరుతి రుతుపవనాలు

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ప్రజలకు చల్లటి కబురు అందించింది వాతావరణ శాఖ. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు




ముందుగానే భారత్ లో ప్రవేశించనున్నట్లు వాతావరణ విభాగం (ఐఎండీ) తెలిపింది. సాధారణంగా జూన్ 1 నాటికి రుతుపవనాలు పలకరిస్తుంటాయి. ఈ సారి మాత్రం మే 27 నాటికే కేరళను తాకే అవకాశం ఉందని ఐఎండీ ప్రకటించింది. గత ఏడాది మే 30న, 2023లో జూన్ 8న, 2022లో మే 29న రుతుపవనాలు దేశంలోకి ప్రవేశించాయి. ఈ సీజన్లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. మే 21నాటికి బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాలకు రుతుపవనాలు విస్తరిస్తాయని ఆ తర్వాత పరిస్థితులన్నీ అనుకూలిస్తే ముందుగా కేరళను తాకుతాయని వాతావరణ నిపుణులు భావిస్తున్నారు.

# 20 నుంచి పీజీ నాలుగో సెమిస్టర్ పరీక్షలు

*ఎడ్యుకేషన్ కేయూ,యు మే 18 ప్రభాతవార్త:*

కాకతీయ విశ్వవిద్యాలయ పి.జి. నాల్గవ సెమిస్టర్ పరిక్షలు ముందుగా ప్రకటించిన విధంగా మే నెల 20 వ తేది నుంచి జరుగుతాయి అని విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల ఆదివారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు, విద్యార్థులు హాల్ టికెట్ లు వెబ్ సైట్ లో పెట్టినట్టు, వారు తమ హాల్ టికెట్ లు డౌన్ లోడ్ చేసుకోవచ్చు అని కుడా తెలిపారు.

# సరస్వతి పుష్కరాలకు ఆదివారం కాలేశ్వరంకు పోటెత్తిన జనం

### నాల్గవ రోజు ఆర్టీసీ బస్సులలో భారీగా పెరిగిన ప్రయాణికులు

### ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను

*మే 18, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

సరస్వతి పుష్కరాలకు ఉమ్మడి వరంగల్ జిల్లా లోని తొమ్మిది డిపోల నుండి ఆదివారం భారీ సంఖ్యలో ప్రయాణికులు పెరిగారని ఆర్టీసీ వరంగల్ రీజనల్ మేనేజర్ డి. విజయభాను స్థానిక ప్రభాతవార్తకు తెలియజేశారు. మొదటిరోజు 6,500 మంది ప్రయాణికులు, రెండవ రోజు శుక్రవారం 10,000 మంది ప్రయాణికులు, మూడవరోజు శనివారం 15,000 మంది, నాల్గవ రోజు ఆదివారం 21,800 మంది ప్రయాణించినట్లు ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను ప్రభాతవార్తకు తెలియజేశారు. అత్యధికంగా హనుమకొండ, వరంగల్, భూపాలపల్లి బస్టాండ్ ల నుండి ప్రయాణికులు ప్రయాణించినట్లు తెలియజేశారు. కాలేశ్వరానికి ఆదివారం రాత్రి 7 గంటల వరకు మొత్తం 394 ట్రిప్పుల లో 21,800 మంది ప్రయాణికులు ఆర్టీసీ బస్సులలో ప్రియాణించినట్లు అత్యధిక భాగం మహిళా ప్రయాణికులు ( మహాలక్షి ్మ పథకం ) ఉన్నారని అన్నారు. మహాలక్షి ్మ పథకం వల్ల ఆర్టీసీకి మంచి ఆదాయం వచ్చి లాభాల బాటలో నడుస్తుందని అన్నారు. నేడు సోమవారం కూడా అత్యధికంగా ప్రయాణికులు ప్రయాణించవచ్చని అంచనా వేస్తున్నామని, ప్రయాణికులకు అనుగుణంగా ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేశామని అన్నారు. పుష్కరాల్లో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి సురక్షి తంగా గమ్యస్థానాలు చేరాలని అన్నారు. సురక్షి త ప్రయాణానికి మరో పేరే ఆర్టీసీ అని, ప్రజలందరూ ఆర్టీసీ ని ఆదరించి ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించాలని ఆర్టీసీ రీజినల్ మేనేజర్ డి. విజయభాను ప్రభాతవార్త ద్వారా సరస్వతి పుష్కర ప్రయాణికులకు



## జనగామ వార్త

# రఘుపాల్ మరణం సిపిఎం పార్టీ కి తీరని లోటు

### సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:

రఘుపాల్ మరణం సిపిఎం పార్టీకి తీరని లోటు అని పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. ఆదివారంసిపిఎం సీనియర్ నాయకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజి రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ గంగసాని రఘుపాల్ అనారోగ్య కారణంతో ఈరోజు ఉదయం జూబ్లీహిల్స్ సిటీ న్యూరో హాస్పిటల్ లో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రఘుపాల్ భౌతికకాయాన్ని సిటీ న్యూరో హాస్పిటల్ నుండి సిపిఎం రాష్ట్ర కార్యాలయం ఎంబి భవన్ కి పార్టీ కార్యకర్తల సందర్శనార్థం తరలించిన సందర్భంగా సిపిఎం జనగామ జిల్లా కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో తరలివచ్చి భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి మాట్లాడుతూ జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం గొబ్బెట గ్రామంలో 1942 సంవత్సరం లో భూస్వామ్య కుటుంబంలో జన్మించిన రఘుపాల్ తన



బాల్యమంతా తండ్రి గోపాల్ రెడ్డి అనుభవించిన అజ్ఞాత జీవితంలోనే గడిపి మార్క్సిస్టు మహానేత సుందరయ్య లీలమ్మల పెంపకంలో పెరిగి పార్టీ సిద్ధాంతాలను క్రమశిక్షణను అలవర్చుకొని 1985 సుమారు 15 సంవత్సరాలు హైదరాబాద్ సిపిఎం నగర కార్యదర్శిగా పనిచేస్తూ కార్మిక ఉద్యమాన్ని నిర్మించి కార్మికుల అభ్యున్నతి కోసం యాజమాన్యాలకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు నడిపిన గొప్ప మహానుభావుడు రఘుపాల్ అని కొనియాడారు. హైదరాబాద్ కేంద్రంలో ఉంటూ పార్టీ పిలుపులలో పాల్గొంటూ నమ్మిన సిద్ధాంతాన్ని కట్టుబడి అనేక అవకాశాలు వచ్చిన ప్రభుత్వ ఉద్యోగాన్ని సైతం వదులుకొని సాధారణ జీవితాన్ని గడిపిన గొప్ప మహానేత ఆదర్శప్రాయుడు రఘుపాలు అన్నారు. జనగామ అసెంబ్లీ నియోజకవర్గానికి కమ్యూనిస్టు పార్టీగా పోటీచేసిన ప్రతిసారి ఎన్నికల ప్రచారంలో కార్యకర్తలకు అనేక సలహాలు చేస్తూ తన ఉపన్యాసాల ద్వారా ప్రజల కు ఓటు చైతన్యం కల్పించిన గొప్ప వ్యక్తి రఘుపాల్ అన్నారు. రాబోవు కాలంలో రఘుపాల్ క్రమశిక్షణను పోరాట స్ఫూర్తిని తన ఆదర్శప్రాయాన్ని ఆదర్శంగా తీసుకొని దోపిడి వ్యవస్థ వ్యతిరేకంగా అంతరాలేని సమాజం కోసం ప్రజలందరూ పార్టీ చేసే ఉద్యమాలలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం కామ్రేడ్ రఘుపాల్ పార్థివ దేహాన్ని సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ బివి రాఘవులు,సీపీఎం రాష్ట్ర నాయకత్వం, రఘుపాల్ కుటుంబ సభ్యుల సమక్షంలో యాదాద్రి భువనగిరి లో ఉన్న ఏఎంసి హాస్పిటల్ కు అప్పగించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు సాంబ రాజ్ యాదగిరి ఇర్రి అహల్య, సింగారపు రమేష్, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, జోగు ప్రకాష్, సుంచు విజేందర్,ఎండి షబానా, జిల్లా నాయకులు రామావత్ మిట్యా నాయక్, సురేష్ నాయక్,పందిళ్ళ కళ్యాణి మోకు భవాని మల్లేష్ రాజ్,తదితరులు పాల్గొన్నారు.

## పాత బస్తి గుల్జర్ హౌస్ సమీపంలో అగ్రి ప్రమాదం పట్ల ఎమ్మెల్యే విచారం

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:



హైదరాబాద్లోని పాత బస్తీలో గుల్జార్ హౌస్ సమీపంలో అగ్నిప్రమాదం జరిగి 16మంది మృతి చెందటం అత్యంత బాధాకరం అని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. మంటల్లో చిక్కుకున్న కుటుంబాలను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని, క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. రాష్ట్రంలో, హైదరాబాద్ నగరంలో వరుస అగ్ని ప్రమాద ఘటనలు జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోవడంలో దారుణంగా విఫలమవుతున్నదన్నారు. వేసవి కాలంలో అగ్ని ప్రమాదాల నివారణకు ముందస్తు వ్యూహం అనుసరించకపోవడం ప్రభుత్వ నిరక్ష్యం అని, ప్రభుత్వ అలసత్వానికి ఏ పాపం ఎరుగని సామాన్యులు సమిధలవుతున్నారు. ఎంతో మంది క్షతగాత్రులు అవుతున్నారన్నారు. ఇప్పటికైనా కళ్ళు తెరిచి వెంటనే అగ్నిమాపక శాఖ సన్నద్ధతపై సమీక్ష నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. అగ్ని ప్రమాద మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె వాయిదా

జనగామ టౌన్, మే 18 ప్రభాతవార్త:

గబ్బెట గోపాల్ రెడ్డి భవనంలో ముఖ్య నాయకుల సమావేశం మోటే శ్రీశైలం అధ్యక్షతన ఆదివారం నిర్వహించగా ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు మే 20న జరగాల్సిన దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెను ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా తాత్కాలికంగా వాయిదా వేసి 2025 జులై 9న నిర్వహించినట్లు ప్రకటించారు. అయితే మే 20 కూడా స్థానిక యూనియన్ల ఆధ్వర్యంలో నిరాసన కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు ఇప్పటికే జనగామ జిల్లా వ్యాప్తంగా 12 మండలాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించి సమ్మె నోటీసులు అందజేయడం జరిగినట్లు తెలిపారు. సమయం పెరగడంతో ఈ అవకాశం ఉపయోగించుకొని కింది స్థాయి కార్మికుల వరకు వెళ్లి కేంద్రం బిజెపి ప్రభుత్వంలోని కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడుతూ 44 కార్మిక చట్టాలను రక్షించుకోవటానికి పోరాటం మరింత ముమ్మరంగా కొనసాగించాలని పేర్కొన్నారు నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలన్న డిమాండ్లతో ఉద్యమాన్ని ఉధృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు సమ్మె వాయిదా కారణంగా కార్మికులు నిరాశ పడకుండా మరింత కాసి తో చట్టాల పరిరక్షణ కోసం పనిచేయాలని 2025 జులై 9న నిర్వహించే సమ్మెను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు సమావేశంలో జిల్లా నాయకులు చామకూర యాకూబ్, గూడెల్లి రాజు, ములకల లక్ష్మయ్య, మరి కుక్కల సాయిలు, గోట్టేటి రాజు, దాయ నాగేష్, ఆకుల అచ్యుత్,గోల్కొండ నాగరాజు, గోల్కొండ అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో లేగదూడ మృతి

నర్మెట, మే 18 ప్రభాతవార్త:



విద్యుత్ ఘాతంతో లే గా దూడ మృతి చెందిన సంఘటన నర్మెట మండల కేంద్రంలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నార్మెటకు చెందిన కూకట్ల చిన్న మల్లయ్య కు చెందిన 24 కెవి ట్రాన్స్ఫారం వద్ద మృతికి గరైంది ట్రాన్స్ఫార్మర్ కిందికి ఉండడం వలన దానికి ఎలాంటి రక్షణ లేకపోవడం వలన ఈ సంఘటన చోటుచేసుకుందని స్థానిక రైతులు తెలిపారు .బాధితకు కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థిక సాయం చేసే ఆదుకోవాలని ప్రజలు కోరారు.

## తిరంగ ర్యాలీ విజయవంతం చేద్దాం

నర్మెట, మే 18 ప్రభాతవార్త :



ఆపరేషన్ సిందూర్ వీర విజయానికి చిహ్నంగా మన త్రివిధ దళాల శక్తిని కొనియాడుతూ జిల్లా కేంద్రంలో సోమవారం సాయంత్రం తలపెట్టిన తిరంగా ర్యాలీని విజయవంతం చేయాలని బిజెపి మండల శాఖ అధ్యక్షుడు ధారావత్ రాజు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని వినాయక గార్డెన్స్ లో ఆదివారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తలు సమావేశంలో ఆయన మాట్లాడారు. రైల్వే స్టేషన్ నుండి జనగామ చౌరస్తా వరకు ర్యాలీ కొనసాగుతుందని, పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు పాల్గొని ర్యాలీని విజయవంతం చేసి మన త్రివిధ దళాలకు అండగా నిలవాలని అన్నారు. కార్యక్రమంలో రాజబోయిన శ్రీనివాస్, రాజవైన జహంగీర్, మెతుకు సిద్ధులు, చెవుల రాజు, పాతూరు నారాయణరెడ్డి, రంజిత్, కపిల్, సుధాకర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టుకు పాదయాత్రగా హనుమాన్ స్వాములు

జనగామ కల్చరల్, మే 18 ప్రభాతవార్త:



జనగామ జిల్లా కేంద్రంలోని శ్రీ మార్కండేయ దేవస్థానం నుంచి హనుమాన్ స్వాములు కొండగట్టుకి పాదయాత్రగా ఆదివారం సాయం కాలం బయలుదేరారు. నేడు ప్రారంభమైన ఈ పాదయాత్ర 21 వరకు కొండగట్టు హనుమాన్ దేవాలయం వరకు చేరుకోవడం జరుగుతుందన్నారు. ఈనెల 22 హనుమాన్ జయంతి రోజున హనుమంతుడికి మొక్కులు చెల్లించుకుని, మాలవిరమణ చేసి స్వామివారి తీర్థ ప్రసాద స్వీకరించి రావడం జరుగుతుందన్నారు. ఈ పాదయాత్రలో హనుమాన్ మాలవేసిన స్వాములు. సందీప్, సాయి, నరేష్, అరవింద్, శ్రీను, నరేష్. పాల్గొన్నారు.

## అపూర్వం పూర్వ విద్యార్థుల సమ్మేళనం

తరిగొప్పుల, మే 18,ప్రభాత వార్త:




తరిగొప్పుల మండల కేంద్రంలోని పియం శ్రీ ప్రభుత్వ పాఠశాలలో 200910 వ సంవత్సరం లో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థిని, విద్యార్థులు ఆదివారం ఆత్మీయంగా కలుసుకున్నారు. వారికి విద్య నేర్పిన గురువులు జైపాల్ రెడ్డి, రఘు ప్రసాద్, కనకయ్య, గ్రేసమ్మ, వసుందర,మమత, రమాదేవి, జ్ఞాన సుందరీ దేవి, మాదవి, రవీందర్ లకు శాలువాలు కప్పి పూలదండలు వేసి జ్ఞాపికలు అందజేసి ఘనంగా సన్మానించి పాదాభివందనం చేశారు. విద్యార్థిని విద్యార్థులు తమ జీవితంలో సాధించిన విజయాలు చెప్పుకున్నారు. 15 సంవత్సరాల తర్వాత కలుసుకొని, తాము చదివిన పాఠశాల పరిసరాలు మరియు తరగతి గదులను చూస్తూ బాల్యంలోని మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సంతోషం గా గడిపారు. ఈ కార్యక్రమంలో సురేష్, కరుణాకర్, రవి,కనకరాజు, శ్రీకాంత్, రాకేష్, శివ, అనిల్,కార్తీక్,రఘు ఇర్ఫాన్,సతీష్,భవాని, రేణుక, అశ్విని, హేమలత, సరిత, దుర్గ, మహేశ్వరి,రమ్య, మోనిక, గాయని, ,హేమలత పాల్గొన్నారు.

## బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిగా తుమ్మలపల్లి సోమేశ్వర్

రఘునాథపల్లి. మే 18:



భారతీయ జనతా పార్టీ రఘునాథపల్లి మండల ప్రధాన కార్యదర్శిగా తుమ్మలపల్లి సోమేశ్వర్ గుప్తా నియామకం అయ్యారు. ఆపార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు రమేష్ ఆదేశానుసారం రఘునాథపల్లి మండల అధ్యక్షులు పుప్పాల వేణుకుమార్ తోపాటు 46 మందితో బిజేపీ మండల కమిటీని ప్రకటించడం జరిగింది. మండల ప్రధాన కార్యదర్శిగా నియమితులైన తుమ్మలపల్లి సోమేశ్వర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈపదవి బాధ్యతలు అప్పగించిన జిల్లా, మండల బీజేపీ కమిటీ బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. సోమేశ్వర్ గుప్తా రఘునా థపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా పనిచేస్తున్నారు. ఈసందర్భంగా ఆయనకు పలువురు అభినందనలు తెలిపారు.

# వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఆడెపు సదానందం

*నర్సంపేట, మే 18, ప్రభాతవార్త*

నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఆడెపు సదానందం ఎన్నికయ్యారు. 2019 సంవత్సరం నుండి నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ సభ్యులుగా,ఉపాధ్యక్షులుగా మినీ స్టేడియం వాకర్స్ కు సేవలను అందిస్తున్న ఆడెపు సదానందం సేవలను గుర్తించి వారిని నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా వాకర్స్ ఇంటర్నేషనల్ 303 గవర్నర్ ఎలెక్ట్,నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ నియమించారు.ఈ సందర్భంగా పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రతిరోజు 30నిమిషాల నుండి 60నిమిషాల వరకు ప్రతి ఒక్కరూ వాకింగ్ చేయాలని దాని ద్వారా బిపి,షుగర్ అదుపులో ఉండి ఆరోగ్యంగా ఉంటారని,వేసవి కాలంలో ద్రవ పదార్థాలను ఎక్కువగా తీసుకోవాలని అలాగే వాకర్స్ కు ఎన్నో సేవలందిస్తున్న సదానందం నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా వారికి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పాలకుర్తి శ్రీనివాస్, పుల్లూరి స్వామిగౌడ్, బాల్నే జగన్, కోశాధికారి సంకినేని కృష్ణ, కార్యవర్గ సభ్యులు అహ్మద్ భాషా, రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.



# నర్సంపేట వార్త

# పొదుపు చేయడం అలవర్చుకోవాలి

*దుగ్గొండి, మే 18, ప్రభాతవార్త*

ఒక నెలలో సంపాదించిన సంపాదనను ఒక రోజులో పొదుపు చేసుకుంటే వృద్ధాప్యంలో ఆనందంగా జీవించవచ్చునని పొదుపు సమితి అధ్యక్షుడు తోకల రత్నాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని తిమ్మంపేట చైతన్య పురుషుల పొదుపు సంఘం 25వ వార్షిక మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురుషుల సంఘంలో ప్రతి ఒక్కరు సభ్యత్వం పొంది తక్కువ వడ్డీతో రుణాలు పొందాలన్నారు. ప్రైవేటు వ్యాపారస్తుల వద్ద డబ్బులు తీసుకోకుండా పొదుపు సంఘంలో సభ్యత్వం పొంది తక్కువ వడ్డీతో రుణాలు పొందాలన్నారు. అనంతరం పొదుపు సంఘం నూతన కమిటి అధ్యక్షుడిగా అనుమాండ్ల ఈశ్వర్‌రెడ్డిని కమిటి సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులు కోరెం చంద్రమోహన్‌రెడ్డి, డైరెక్టర్లు కూనూరి సతీష్‌కుమార్, మామునూరి విజ్ఞేష్, సొడారపు కొమురెల్లి, ఈదుల నవీన్, నల్లగొండ కోటి, శ్రీరాముల ప్రశాంత్, ఎస్‌కె.షరీఫ్, కూచన రాజేందర్, కోఆప్షన్ నెంబర్ ఎలకంటి కుమారస్వామి, రమేష్, గణకుడు దండు కర్ణాకర్, కమిటి గణకుడు గాదెం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




# పేద ప్రజల గుండెల్లో నిలిచిన సీతక్క,,!!

## పేదలను ఆశీర్వదించి పెన్నిది మంత్రి

*తాడ్వాయి ప్రభాతవార్త (మే 18)*



ఏజెన్సీ ప్రాంతంలోని పెద ప్రజల గుండెల్లో మంత్రిసీతక్క నిలిచింది. మండలంలోని కామారంలో మాజి ఎంపిటిసి కొర్నిబెల్లి సూర్య నారాయణ మహలక్షి ్మ కుమారుడు సందీప్ వివాహనికి హాజరయ్యారు. నూతన జంటను ఆశీర్వదించారు. కనులవిందుగా జరిగిన ఈశుభకార్యం అంబరాన్నింటింది. కాంగ్రేసు మండలకమిటి అద్యక్షులు బొల్లుదేవేందర్ ముదిరాజ్, సీనియర్ నేత అర్రెం లచ్చుపటేల్ అద్వర్యంలొ నాయకులు హాజరయ్యారు. పేదప్రజల ఇండ్లలొ జసిగె శుభకార్యాలను మరచిపోకుండ హాజరై దీవిస్తుందని కామారం గ్రామస్తులు హర్షంవ్యక్తం చేశారు. జిల్లావ్తంగా ఏమండలంలొ అభివృద్ధి పనులు గాని శుభార్యాలకు వస్తున్నారు .మాజి ఎంపిటిసి సూర్యనారాయణ కాంగ్రేసు పార్టిలొ చాలాసీనియర్ నాయకుడు పేసుపొందిన నాయకుడుగా నడిచాడు. అందుకోసమె అన్నివర్గాల ప్రజలకు చిరకాలంగా నిలిచాడు. సీతక్క ఆత్మియ బందువులుగా ఉండేది, అంగరంగ వైబవంగా జసిగింది. ఈకార్యక్రమంలొ నాయకులు పాకసాంబయ్య, తాడ్వాయి మాజి సర్పంచు ఇర్పసునీల్ దొర రేగ సూర్యనారాయణ సిద్దిరెడ్డి, జె కె ,పాకరాజెందర్,పులిసంపత్ గౌడ్ , ముజఫర్ హుస్సేన్,వావిలాల రాంబాబు ,బండారుచంద్ర య్య నర్సింహస్వామి, చెప్పవీందర్, నారాయణరావు టీచర్ ఇంంఇరనగర్ ,నర్సింగాపురం గ్రామాల నుంచి నాయకులు జగన్, పిట్టలసారయ్య,, పీరీల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# బోరు మరమ్మత్తులు చేయించాలని ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేసిన మహిళలు

*నర్సంపేట, మే 18, ప్రభాతవార్త*



నర్సంపేట మండలం ఇటకాలపల్లి గ్రామపంచాయతీ శివారులోని నరసింగాపురం గ్రామంలో ఆదివారం మహిళలు బిందెలతో నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొని మాట్లాడుతూ గత సంవత్సరం మే నెలలో సిడిఎఫ్ నిధుల కింద మంజూరైనా బోరు నర్సింగపురం గ్రామంలో వేయడం జరిగిందన్నారు.బోరు కేసింగ్ సరిగా వేయకపోవడంతో 3నెలలకే కూలిపోయిందన్నారు.గత నెల రోజులుగా నర్సింగాపురం గ్రామంలో కులాయి నీళ్ల సరిగా రాకపోవడంతో బోరు రిపేరు కావడంతో గ్రామస్తులు,మహిళలు ఇబ్బంది పడుతున్నారన్నారు.ప్రభుత్వ అధికారులు ఇప్పటికైనా స్పందించి బోరు మరమ్మత్తు చేయించాలని అలాగే మిషన్ భగీరథ నీళ్ల సప్లై సరిగా లేకపోవడంతో నీళ్ల రాక ఇబ్బంది జరుగుతుందన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి నీళ్ల సక్రమంగా వచ్చేటట్టు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఈర్ల పద్మ, లింగదారి లావణ్య, భూసాని రాజమణి, గొర్రె విమల, గొర్రె రమనీల, బుస రాజక్క, భూసాని విజయ, అరుణ, గొర్రె లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పలు శుభకార్యాలలో పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి

*నర్సంపేట, మే 18, ప్రభాతవార్త*



పట్టణంలోని గ్రీన్ రిసార్ట్‌లో జరిగిన రాజేష్ తేజస్వినిల వివాహ వేడుకకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని వదూవరులను ఆశీర్వదించారు. అనంతరం బొద్దుల సుజాత–సుధాకర్ దంపతుల కూతురు నివేధిత నూతన వస్త్రఅలంకరణ వేడుకలో పాల్గొని వదూవరులను ఆశీర్వదించారు. అనంతరం ఎంఏఆర్ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన వివాహ వేడుకలో, నర్సంపేటలో సత్యం ఫంక్షన్ హాల్‌లో జరిగిన మానస–సతీష్ల వివాహ వేడుకకు, రాజుపేట గ్రామంలో నూనె ఉపేందర్ జ్యోతి దంపతుల కూతురు నూతన వస్త్రలంకరణ వేడుకలకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పొదుపు సంఘాలతో ఆర్థిక చేయూత

## -అధ్యక్షుడు కుమారస్వామి

*చెన్నారావుపేట, మే 18, ప్రభాతవార్త*



గ్రామాల్లో ఉన్నటువంటి పొదుపు సంఘాలతో కుటుంబాలకు ఆర్థిక చేయూత లభిస్తుందని భారతీయ పురుషుల పొదుపు సంఘం అధ్యక్షుడు నూనె కుమారస్వామి అన్నారు. మండల కేంద్రం చెన్నారావుపేటలోని శ్రమశక్తి పురుషులు పొదుపు సంఘం వార్షిక మహాసభతో పాటు సిల్వర్ జూబ్లీవ ఏడుకలు అధ్యక్షులు సూత్రపు సుధాకర్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ముందుగా గణకుడు బొనగాల శ్రీనివాస్ పొదుపు సంఘానికి సంబందించిన నివేదికను సభలో వినిపించాడు. సంఘం కార్యకలాపాలు ఆర్థిక లావాదేవిలపై కొంత సేపు చర్చించారు. అనంతరం ముఖ్య అతిథిగా పాల్గొన్న పొదుపు సమితి అధ్యక్షుడు మాట్లాడుతూ కొద్ది మందితో ఏర్పడిన పొదుపు సంఘాలు ప్రస్తుతం వేల సంఖ్యలో వచ్చాయన్నారు. ప్రతి కుటుంబానికి పొదుపు ఎంతో తోడ్పాటును అందిస్తుందన్నారు. రోజు వారీ ఖర్చులతో పాటు ప్రజలు పొదుపు చేయడం అలవర్చుకోవాలన్నారు. తద్వారా ఎన్నో రకాల అవసరాలకు ఉపయోపగపడుతాయన్నారు. కేవలం డబ్బుల పొదుపే కాకుండా ఆపదలో ఆదుకోవడం జరుగుతుందన్నారు. ఇలాంటి అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. కాగా పాలకవర్గ సభ్యులు పొదుపు సమితి అధ్యక్షున్ని ఘనంగా సన్మానించారు.

**-మరోసారి అధ్యక్షుడిగా సుధాకర్....**

కాగా శ్రమ శక్తి పొదుపు సంఘం నూతన అధ్యక్షుడిగా సూత్రపు సుధాకర్ మరోసారి ఎన్నికయ్యారు. ఇప్పటికే అధ్యక్షుడిగా ఉన్న సుధాకర్ పదవి కాలం పూర్తి కావడంతో మహాసభలోనే సభ్యులంతా ఏకగ్రీవంగా తీర్మాణించారు. దీంతో సుధాకర్ రెండోసారి అధ్యక్షుడిగా ఎన్నిక కావడంతో సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో సంఘాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పొదుపు సమితి ఉపాధ్యక్షులు మురహరి చిన్నరవి, క్షేత్రాధికారి రవీందర్‌రెడ్డి, స్థానిక సంఘం ఉపాధ్యక్షులు దొంతి సాయిలు, పాలకవర్గ సభ్యులు మెంతుల రమేష్, గట్ల రాంబాబు, తౌటి రవి, సూర రంజిత్, పులి రమేష్, సిద్ధ కుమారస్వామి, శంకేషి రంజిత్‌కుమర్, జెట్టబోయిన వీరభద్రయ్యతో పాటు గత పాలకవర్గం వ్యవస్థాపకులు మాజీ అద్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వదూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

*దుగ్గొండి, మే 18, ప్రభాతవార్త*



మండలంలోని నాచినపల్లి గ్రామానికి చెందిన నల్ల హేమలత–శ్యామ్‌సుందర్‌రెడ్డి దంపతుల కుమార్తె నిహారికరెడ్డి– కర్ణాకర్‌రెడ్డిల వివాహము గిర్నిబావి జీఆర్‌బి ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం జరిగింది. ఈ వివాహానికి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి అక్షింతలు వేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు కంచరకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, గుడిపెల్లి జనార్ధన్‌రెడ్డి, నర్ర రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సత్యసాయి సేవలు అభినందనీయం

**జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:**
మారుమూల్ల గ్రామాలలో సైతం సత్యసాయి సేవలు అభినందనీయమని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుబెంగళూరు ముద్దనహల్లి లోని సత్యసాయి జాతీయ స్థాయి వెల్ నెస్ సెంటర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ,డా.ప్రశాంత్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎల్ వి ప్రసాద్ హాస్పిటల్ లను సద్గురు మధుసూదన, సత్య సాయి వెల్ నెస్ సభ్యులు సత్కరించారు.ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



మాట్లాడుతూదేశ వ్యాప్తంగా మారుమూల ప్రాంతాల్లో సత్య సాయి వాలంటీర్ల వైద్య సేవలు అభినందనీయం..జగిత్యాల లో నిర్వహించిన సత్య సాయి సేవలు అభినందనీయం.సిద్దిపేట దగ్గర కొండపాకలో చిన్న పిల్ల లకు గుండె శస్త్ర చికిత్సలు చేయడం,ఎంతో మందికి కి ప్రాణ దానం చేయడం జరిగిందని అన్నారు.తెలంగాణ రాష్ట్రం లో ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పోషకాలు అందించే కార్యక్రమం లో భాగంగా రాగి మాల్ట్ అందించారని,ఈ ఏడాది కూడా జగిత్యాలలో అమలు చేయాలని కోరారు. జగి త్యాలలో సత్యసాయి చారిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని కోరారు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో డా.నాగ రాజు,డా. కనకదుర్గ ,డా.సంతోష్ రెడ్డి, ఊటీరీ శ్రీకాంత్, యశస్వి శ్రీనివాస్,గంగాధర్, వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

---

# ఈ కార్డు యాప్‌తో ప్రజలకు సత్వర సేవలు

**ఆధునిక సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలి**

**తాజా మాజీ మున్సిపల్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**
ఈ కార్డు యాప్ తో ప్రజలకు సత్వర సేవలు అందించడం జరుగుతుందని జగిత్యాల తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ ఆటోవాలా జ్యోతి లక్ష్మణ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా జ్యోతి లక్ష్మణ్ మాట్లాడు తూఆధునిక సాంకేతికతను ఈ కార్ట్ ఆప్ అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు కనిపెట్టిన ఈ కార్ట్ యాప్ అందిపు చ్చుకోవడం ద్వారా ప్రజలకు మరింత సత్వర సేవలు అందించవ చ్చున్నారు. ప్రజలకు సత్వర సేవలు అందిం చేందుకు భావితరాల విద్యార్థులు మరింత నైపుణ్యంతో ముందుకు వెళ్లాలని జగిత్యాల ఈ కార్ట్ అప్లికేషన్ ఆప్ అందరికీ



పనిచేస్తుందన్నారు. ఈకార్ట్ ఆప్ సక్సెస్ మీట్ కార్యక్రమంలో భాగంగా స్పైస్ కిచెన్ హాల్లో జగిత్యాల తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఈ కార్ట్ ఫౌండర్ షాజాఖాన్, సీఈవో సాయి తేజ, కేదార్, అభి మనోజ్ సుబ్బు మరియు విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.

---

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**-సామాజిక కార్యక్రమాల కోసం నిధి ఏర్పాటు**

**-పాత జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ**

**ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**
జగిత్యాల శ్రీ రాజరాజేశ్వర ఉన్నత పాఠశాల విద్యానగర్1994-95 పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. పదవ తరగతి పూర్తి చేసుకుని 30 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో విద్యార్థులు పట్టణంలోని వశిష్ట ఇన్ మండపంలో పూర్వ సమ్మేళనం నిర్వహించారు.. ఈ సందర్భంగా 30 ఏళ్ల క్రితం తమకు విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.. ఈ సంద ర్భంగా ఉపాధ్యా యులు మాట్లాడుతూ 30 ఏళ్ల క్రితం తమ వద్ద చదువుకున్న విద్యార్థులు ఎంతో ఆధారాబి .మానాలతో తమను గుర్తుంచుకొని సన్మానించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.. 30 ఏళ్ల కాలంలో అనేక శిఖరాలను అధిరోహించిన విద్యార్థులను అభినందించారు.. సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు.. సామాజిక కార్యక్రమాలు చేపట్టేం దుకు ఆనాటి రాజరాజేశ్వర విద్యార్థులు ముందుకు రావాలని అందుకోసం ఒక నిధిని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నెమొరు గొమ్ముల తిరుపతిరావు, ఉపాధ్యా యులు మండలోజు ఉదయ్ భాస్కర్, ఎం శ్రీనివాసరావు కొత్తూరి మహేష్ కుమార్, ఆర్ రామారావు, విద్యార్థిని విద్యార్థులు దావ సురేష్ పైడిపల్లి వామన్ రావు ఏ రాజశేఖర్ రెడ్డి మధుసూదన్ రావు నల్ల విజయ్ సూర్య జోష్ణ శైలజ గీత మాధవి లక్ష్మి స్వప్న పాల్గొన్నారు

---

# రేపటి నుండి క్షయ పరీక్షలు

**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:**
టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం క్రింద వంద రోజుల కార్యచరణ కార్యక్రమంను 19 సోమవారం నుండి జగిత్యాల జిల్లాలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో క్షయ వ్యాధికి గురి అయ్యేటువంటి అవకాశం ఉన్న వలనరబుల్ పాపులేషన్ ను గుర్తించి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశామని తెలిపారు. జిల్లాలోని 397 గ్రామాలలో ప్రతి ఒక్క గ్రామంలో క్షయ అనుమానితులను అక్కడే పరీక్షి ంచి ఎక్స్రేలు కూడా నిర్వహించి ఫలితాలు వెంబటే తెలుపుతామన్నారు. వీరిలో ఎక్కువగా 60 సంవత్సరాల పైబడిన వృద్ధులు, పొగ త్రాగేవారు, ఆల్కహాల్ త్రాగడం,పొగాకు తినడం, డయాబెటిస్ ఉన్నటువంటి వారిని పరీక్షి స్తామని తెలిపారు. 100 రోజులలో అన్ని గ్రామాల వారందరినీ స్క్రీనింగ్ చేసి స్పూటం పరీక్షలు చేయడం, ఎక్స్రే లు తీసి టీబీ వ్యాధి గ్రస్తులను గుర్తించి చికిత్సలు అందిస్తామని తెలిపారు. ఒకవేళ నెగటివ్ వచ్చినట్లయితే టీబి ప్రివెంటివ్ థెరపి ద్వారా చికిత్స అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. జగిత్యాల: టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం క్రింద వంద రోజుల కార్యచరణ కార్యక్రమంను 19 సోమవారం నుండి జగిత్యాల జిల్లాలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో క్షయ వ్యాధికి గురి అయ్యేటువంటి అవకాశం ఉన్న వలనరబుల్ పాపులేషన్ ను గుర్తించి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశామని తెలిపారు. జిల్లాలోని 397 గ్రామాలలో ప్రతి ఒక్క గ్రామంలో క్షయ అనుమానితులను అక్కడే పరీక్షి ంచి ఎక్స్రేలు కూడా నిర్వహించి ఫలితాలు వెంబటే తెలుపు తామ న్నారు. వీరిలో ఎక్కు వగా 60 సంవ త్సరాల పైబడిన వృద్ధులు, పొగ త్రాగే వారు, ఆల్కహాల్ త్రాగ డం,పొగాకు తినడం, డయాబెటిస్ ఉన్నటు వంటి వారిని పరీక్షి స్తామని తెలి పారు. 100 రోజులలో అన్ని గ్రామాల వారందరినీ స్క్రీనింగ్ చేసి స్పూటం పరీక్షలు చేయడం, ఎక్స్రే లు తీసి టీబీ వ్యాధి గ్రస్తులను గుర్తించి చికిత్సలు అందిస్తామని తెలిపారు. ఒకవేళ నెగటివ్ వచ్చినట్లయితే టీబి ప్రివెంటివ్ థెరపి ద్వారా చికిత్స అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, సిబ్బంది

---




## దూత్ పల్లి గ్రామ శాఖ అధ్యక్షుడిగా శ్రీనివాస్ గౌడ్

*చిట్యాల, మే 18 ప్రభాతవార్త:*



మండలంలోని దూత్ పల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా చెప్పాలా శ్రీనివాస్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్, పార్టీ ఇన్చార్జి గజ్జి రవి లు తెలిపా రు. ఎమ్మెల్యే సత్యనారాయణ రావు, తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి ల ఆదేశాల మేరకు కమిటీని ఎన్నుకోవడం జరిగిందని చెప్పారు ఉపాధ్యక్షుడి వనం భాస్కర్, ప్రధాన కార్యదర్శి అంకేశ్వరపు రాజు, కోశాధికారిగా తీరగాని రాజు వర్కింగ్ ప్రెసిడెంట్ బోదాసు వంశీ, కార్యదర్శిగా ఇరగాని సారంగపాణి, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు వారు చెప్పారు.

## రాజ్ మహమ్మద్ ను పరామర్శించిన రాష్ట్ర కోఆప్షన్ నాయకులు

*చిట్యాల, మే 18 ప్రభాతవార్త:*



చిట్యాల మాజీ కోఆప్షన్ సభ్యుడు మహమ్మద్ రాజ్ మహమ్మద్ ను రాష్ట్ర కో ఆప్షన్ ఫోరం మాజీ జనరల్ సెక్రటరీ మహమ్మద్ మొహిబుద్దిన్ , రాష్ట్ర దళిత క్రిస్టియన్ సంఘం నాయకుడు సురేష్ లు పరామర్శించారు. రాజ్ మహమ్మద్ సోదరు డు మహమ్మద్ రఫీ ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న రాష్ట్ర నాయకులు రాజ్ మహమ్మద్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## భూపాలపల్లి ఆర్టీసీ డిపో డ్రైవర్ పై దాడి.! ఒకరిపై కేసు నమోదు

*భూపాలపల్లి రూరల్,ప్రభాతవార్త*



భూపాలపల్లి ఆర్టీసీ డిపోకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ పై దాడి చేసిన ఘటనలు అవి వ్యక్తిపై కేసు నమోదయింది ఈ మేరకు పోలీసులు బాధితుడు ఆదివారం రాత్రి 7 గంటలకు విరాళం వెల్లడించాడు ఆర్టీసీ డ్రైవర్ తోట రాజేందర్ అనే వ్యక్తి ఈనెల 16వ తేదీన భూపాలపల్లి టు ఆజంనగర్ విధులకు బయలుదేరగా మార్గం మధ్యలో నాగారం సమీపంలో ఎదురుగా వచ్చిన ద్విచక్ర వాహనదారుడైన తాజాదింతో గొడవ జరిగింది ఇద్దరి మధ్య మాట పెరుగకగా తాజా దిన అనే వ్యక్తి ఆర్టీసీ డ్రైవర్ను చితకబాదాడు దీంతో సదర వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు అయిందని పోలీసులు వెల్లడించారు.

# సకల జనుల హితుడు సంజీవ్‌నాయక్

**-నిరుద్యోగుల పట్ల అలుపెరుగని పోరాటాలు చేసిన**

**-బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సంజీవ్‌నాయక్**

బయ్యారం,మే18,(ప్రభాతవార్త): నిరుపేద కుటుంబంలో పుట్టి పేదరికాన్ని అనుభవించి, పేదల కన్నీళ్ల తుడుస్తూ తెలంగాణ ఉద్యమంలో రాష్ట్ర ఉద్యోగ జేఏసిలో కీలకపాత్ర పోషించి, జనం కోసం నేనున్నా అంటూ సంజీవ్‌నాయక్ నిత్యం నిరుద్యోగులకు అండగా ఉంటూ సేవలందిస్తున్నారు. 2014 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర పునర్విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్‌లో విలీనమైన ఏడు మండలాల్లో ఉన్న 1648మంది ఉద్యోగులను అప్పటి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు, నాటి ఆర్థికమంత్రి ఈటెల రాజేందర్, విద్యాశాఖ మంత్రి జగదీశ్వర్‌రెడ్డిలతో మాట్లాడి ఆ ఉద్యోగులను స్వరాష్ట్రానికి రప్పించడంలో సంజీవ్‌నాయక్ కీలకపాత్ర పోషించారు. అదేవిధంగా 2012లో ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ ప్రకటించిన మెగా డిఎస్సి ద్వారా ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు జనవరి నెలలోనే నియామక పత్రాలు అందించేలా కృషిచేశారు. నాడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏజెన్సీ అభ్యర్థుల సర్టిఫికెట్ విషయంలో ఏర్పడ్డ సమస్యను అప్పటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి, నాటి కేంద్ర మంత్రి బలరాంనాయక్‌తో చర్చించి ఏజెన్సీ లోని 275మంది అభ్యర్థులకు 2నెలల్లోనే నియామక పత్రాలు అందించేలా కృషిచేశారు. 2012లో ఏజెన్సీలో స్పెషల్ డిఎస్సిలో కూడా ఏజెన్సీ సర్టిఫికెట్ల విషయంలో ఐటిడిఏ ఉన్నతాధికారులతో మాట్లాడి ఏ సమస్య లేకుండా 375మంది ఏజెన్సీ అభ్యర్థులకు ఉద్యోగాలు ఇప్పించేలా సంజీవ్‌నాయక్ కృషిచేశారు. 2015లో పిఆర్సి నందు ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నటువంటి అధనంగా హెచ్ఆర్ఏను అందించేందుకు కృషిచేశారు. టిఆర్టి 2017లో సుప్రీంకోర్టు తీర్పు ఆధారంగా మిగిలిపోయినటువంటి ఉమ్మడి ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో ఉండబడిన, ఎస్టి వికలాంగుల అభ్యర్థులకు అప్పటి విద్యాశాఖ



మంత్రి సబితా ఇంద్రారెడ్డితో, విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన, సీనియర్ ఐఏఎస్ సందీప్ సుల్తానియాతో చర్చించి వికలాంగ అభ్యర్థులకు పరిష్కారం చూపించి 151మందికి ఉద్యోగాలు రావడంలో కృషిచేశారు. డిఎస్సి 2008లో టిటిసి, బి.ఈడి 70:30లో నష్టపోయిన ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న 64మంది ఏజెన్సీ అభ్యర్థులకు అప్పటి ప్రభుత్వ ఎడ్యుకేషన్ డైరెక్టర్‌తో మాట్లాడి నియామక పత్రాలు అందించడంలో ప్రముఖ భూమిక పోషించారు. సంజీవ్‌నాయక్ కృషి వల్ల లబ్ధిపొంది ఉద్యోగాలు చేస్తున్న బాలకృష్ణ చౌహాన్, భూక్య బాబులాల్, సునావత్ బిక్షం, హిరాలాల్, మోతిలాల్ ఉద్యోగ అభ్యర్థులు మాట్లాడుతూ నిరుద్యోగులు, ఉద్యోగార్థుల కోసం కృషిచేస్తున్న సంజీవ్‌నాయక్ లాంటి నాయకులు ప్రస్తుత సమాజంలో అరుదుగా ఉంటారని వారు తెలిపారు. మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని వారు ఆకాంక్షించారు.

**మహబూబాబాద్ వార్త**

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మరిపెడ,మే18,(ప్రభాతవార్త):



మరిపెడ మండలకేంద్రంలోని శాంతినికేతన్ ఉన్నత పాఠశాలలో 2004-2005విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. బాల్య స్మృతులు, కరచలనాలు, చెమ్మగిల్లిన కళ్లతో ఆలింగనాలు చేసుకొని నాటి గురువుల మందలింపులు తలుచుకొని చిన్నపిల్లల్లా మారగా శాంతినికేతన్ పాఠశాల ఆవరణం కోలాహలంగా మారింది. 20సంవత్సరాల క్రితం తీపి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ సంతోషంగా గడిపారు. అనంతరం విద్యను బోధించిన నాటి గురువులు పాఠశాల కరస్పాండెంట్ రేపాల యాదయ్య, ప్రధానోపాధ్యాయులు మెంచు అశోక్‌కుమార్, డైరెక్టర్ రాచకొండ రాంచంద్రయ్య, ఉపాధ్యాయులు మోమిన్, బయ్య ఉపేందర్, అనంతరాములు, గోవర్ధన్, జీడి రమేష్‌లను శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శ్రావణ్, దిలీప్, మధు, శేఖర్, రామోజి, అశోక్, స్వాతి, విజయ్, ప్రవీణ్, శ్రీను, చంద్రశేఖర్, శ్రీరామ్, నాగరాజు, అనిల్, రాగుర్, బగ్గ, సాయి, రమేష్, నాగలక్ష్మి, జ్యోతి, నాగమణి, సైదమ్మ, శాంతి, మాధవి, విజయ, రవళి, అనిత, ఉమ, ఆనంద్, రవి, శంకర్, బిచ్చు, ఉస్నో, వెంకన్న, రాజేందర్, నవీన్, శ్రీను, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం

మరిపెడ,మే18,(ప్రభాతవార్త):



కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం జరుగుతుందని ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మరిపెడ మండలంలోని పురుషోత్తమాయగూడెంలో స్వర్గీయ నూకల నరేష్‌రెడ్డి అతిథి గృహానికి రావడంతో జిల్లా కాంగ్రెస్ నాయకుడు నూకల అభినవ్‌రెడ్డి వారిని శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అధికారులు, ప్రజాప్రతినిధులు అనేక అవకతవకలకు పాల్పడ్డారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణంతో పాటు నివాస గృహాలకు 200యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇచ్చిందన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయఢంకా మోగిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపి పోరిక బలరాంనాయక్, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్, మండలపార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, అశోక్‌కుమార్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## నేటి ప్రజావాణి రద్దు

మహబూబాబాద్ అగ్రికల్చర్,మే18,(ప్రభాతవార్త):

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోళ్లు, రవాణా, సంబదిత అంశాలపై జిల్లాస్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో నిమగ్నమై ఉన్నందున అధికారులు అందుబాటులో లేకపోవడం వలన ఈ నెల 19(నేడు సోమవారం) ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దుచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించి వినతులతో కలెక్టరేట్‌కు రావొద్దని సూచించారు.

## ఆలయ అభివృద్ధికి రూ.50వేల విరాళం

బయ్యారం,మే18,(ప్రభాతవార్త):



బయ్యారం మండలం కంబాలపల్లి గ్రామంలో కొలువైన లక్ష్మీనర్సింహస్వామి ఆలయ అభివృద్ధికి గంధంపల్లి గ్రామానికి చెందిన గ్రామ పెద్దలు దేశిని రాంబాబు ఆలయ కమిటీకి ఆదివారం రూ.50వేలు విరాళంగా అందించారు. వారితో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్‌నాయక్ ఉన్నారు. అనంతరం కంబాలపల్లి గ్రామ దొర, పటేల్, గ్రామ పెద్దలు లక్ష్మీనర్సింహస్వామి ఆలయ కమిటీ సభ్యులు దేశిని రాంబాబును శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో దొర మోకాళ్ల భాస్కర్, పటేల్ చింత కృష్ణ, గ్రామ పెద్దలు చీమల చంద్రయ్య, తాటి స్వామి, వాసం వెంకన్న, పొనక రామచంద్ర, సువర్ణపాక బుచ్చిరాములు, శ్రీను, సుధాకర్, మోకాళ్ల రవి, సుక్కమ్మ, పెంటమ్మ, సువర్ణ, వెంకటమ్మ, పద్మ, సమ్మక్కన్న, బుచ్చమ్మ, పద్మ, సుభద్ర, ప్రమీల, సరోజన, సువర్ణపాక నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా స్థావరాలపై విస్తృత దాడులు

మహబూబాబాద్ బ్యూరో,(ప్రభాతవార్త):

మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని డోర్నకల్ మండలం రామకుంట తండా, మోదుగుగడ్డ తండాల సమీపంలోని అడవి ప్రాంతంలో మహబూబాబాద్, వరంగల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీంలు సంయుక్తంగా సారాయి స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఇద్దరిపై కేసు నమోదు చేసి 600లీటర్ల బెల్లం పానకం, 800లీటర్ల చెక్కర పానకం ధ్వంసం చేశారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సిఐ చిరంజీవి, ఎస్సైలు చంద్రశేఖర్, అశోక్, హెడ్‌కానిస్టేబుల్ మధు, కానిస్టేబుల్ శ్రీనివాస్, యాదగిరి, రాజు, సుమన్ తదితరులు పాల్గొన్నారు.



## నారాయణపురంలో విద్యుత్‌షాక్ పాడిగేదె మృతి

బయ్యారం,మే18,(ప్రభాతవార్త):



మండలంలోని నారాయణపురం గ్రామ పరిధిలో విద్యుత్ వైర్లు తెగిపడి పాడిగేదె మృతిచెందిన ఘటన శనివారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే శనివారం రాత్రి తీవ్రమైన గాలి దుమారానికి కరెంట్ స్తంబాలు నేల కూలడంతో పంట పొలాల్లో విద్యుత్ తీగలు నేలపై పడిపోవడంతో అటువైపుగా గేదెలు మేతకోసం వెళ్లగా ప్రమాదవశాత్తు పాడిగేదెకు విద్యుత్ తగిలి అక్కడికక్కడే మృతిచెందింది. బాధితుడు కట్టబోయిన మల్లయ్య తన గేదె చనిపోవడం వలన తన కుటుంబానికి జీవనాధారం లేకుండా పోయిందన్నారు. చనిపోయిన గేదె విలువ 70వేలు ఉంటుందన్నారు. తమ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.

## సభ్యుల సహకారంతో లయన్స్ క్లబ్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దా

**- లయన్స్ క్లబ్ చైర్మన్ బెల్లంకొండ ఆంజనేయులు**

తల్లాడ, మే 18, ప్రభాతవార్త

లయన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో తల్లాడ లయన్స్ క్లబ్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దడం జరిగిందని లయన్స్ క్లబ్ చైర్మన్ బెల్లంకొండ ఆంజనేయులు తెలిపారు. ఏడాది కాలం నుండి తాను చేస్తున్న కార్యక్రమాలకు రెండు ఇంటర్నేషనల్ అవార్డులు, ఓ సారి ఉత్తమ లయన్స్ క్లబ్ అవార్డు దక్కడం ద్వారా లయన్స్ క్లబ్‌కు గుర్తింపు లభించిందన్నారు. గర్భిణీ మహిళలకు శ్రీమంతాలు, అంగన్‌వాడీ సెంటర్‌లో చదువుకుంటున్న చిన్నారులకు అన్నప్రాశన కార్యక్రమాలు, నిరుపేద మహిళలకు, వితంతువులకు కుట్టు మిషన్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. తల్లాడ మండలంలోని అన్ని ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలకు నోట్ బుక్స్, పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల సమయంలో అల్పాహార విందుకు ఆర్థికంగా సహకరించామని తెలిపారు. అలాగే 200 మందికి ఆర్టిసిలో బస్‌పాస్‌లకు నగదు చెల్లించడం జరిగిందని, తనకు ఏడాది పాటు సహకరించిన లయన్స్ క్లబ్ సభ్యులకు అభినందనలు తెలుపుతూ నూతన కమిటీకి కూడా పూర్తి సహకారం అందిస్తామని గుర్తు చేశారు.

# రైతులకు అండగా ప్రభుత్వ యంత్రాంగం

**కొనుగోళ్లలో గణీయమైన వృద్ధి**

**రైతులు ఎటువంటి ప్రలోభాలకు గురికావద్దు**

**డిఎస్ఓ ప్రేమ్‌కుమార్**

తొర్రూరు,మే 18,(ప్రభాతవార్త)

రైతులకు అండగా ప్రభుత్వ యంత్రాంగం ఉంటుందని జిల్లా పౌరసరఫరాల అధికారి ఏ ప్రేమ్‌కుమార్,డిఎమ్ సిఎస్ కృష్ణవేణి అన్నారు.ఆదివారం మండల తహసిల్దార్ కార్యాలయంలో ధాన్యం కొనుగోళ్లపై డిపిఆర్‌ఓ రాజేంద్రప్రసాద్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ రైతుల సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకంగా ధాన్యం కొనుగోళ్ళపై ప్రత్యేక దృష్టి కేంద్రికరించిందని అన్నారు.జిల్లా లో ఇప్పటి వరకు ఒక లక్ష 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామన్నారు.75 శాతం ధాన్యం సేకరణ పూర్తయినట్లు జిల్లా కలెక్టర్ నిత్యం



అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ 18 మండలాల తహసిల్దార్లు,మండల ప్రత్యేక అధికారులను పర్యవేక్షకులుగా నియమించడం జరిగిందని తెలిపారు.కానీ రైతులు కొంతమంది స్వార్థపరుల రాజకీయాలకోసం వదంతులను సృష్టించడంతో అది నమ్మి రైతులు ధర్నాలకు దిగుతున్నారని అన్నారు.ధాన్యం తరలించడానికి లారీలను ఎప్పటికప్పుడు సమకూరుస్తున్నామని రైతులకు వేగవంతంగా నగదు చెల్లింపులు చేస్తున్నామని తెలిపారు.జిల్లాలో 25889 వేల మంది రైతుల నుంచి సన్నధాన్యం లక్ష 7 వేల మెట్రిక్ టన్నులు,దొడ్డురకం 26475 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూపాయిలు 173 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. రైతులకు అధికారులు ఎప్పటికప్పు డు వాతావరణంలో చోటు చేసుకొనే మార్పులను తెలియజేస్తు అప్రమత్తం చేసున్నామన్నారు.జిల్లాలో ఇంక 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉందని దానికి అనుగుణంగా గోనే సంచులు కొనుగోలు కేంద్రాల వద్ద సరిపడ అందుబాటులో ఉన్నాయని రైతులు ఎలాంటి ఆందోళన చేందాల్సిన అవసరం లేదని కొన్ని చోట్ల కొనుగోలు కేంద్రాల నిర్వహాకులు నిర్లక్ష్యం, అక్రమాల గురించి మా దృష్టికి వచ్చిందని అలాంటి కొనుగోలు కేంద్రాలను గుర్తించడం జరిగిందని బాదులపై ఖచ్చితంగా శాఖపరంమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# క్రీడా రంగంలోనూ ఉజ్వల భవిష్యత్

- నైపుణ్యం గల క్రీడాకారులకు సహాయ, సహాయ సహకారాలు
- బావుసాయిపేట మాజీ సర్పంచ్ కెంద గంగాధర్
- నిజామాబాద్ గ్రామంలో ప్రారంభమైన కెపిఎల్ క్రికెట్ టోర్నీ




కొనరావుపేట, ప్రభాతవార్త:

విద్యార్థులు, యువత క్రీడలపై కూడా దృష్టి సారించాలని, క్రీడా రంగంలోనూ ఉజ్వల భవిష్యత్ ఉంటుందని బావుసాయిపేట మాజీ సర్పంచ్ కెంద గంగాధర్ అన్నారు. కెఎంసిఎ



ఆధ్వర్యంలో కెపిఎల్ సీజన్ 4 క్రికెట్ టోర్న మెంట్ నిజామాబాద్ గ్రామంలో ప్రారంభం అయ్యింది.మండలం లోని అన్ని గ్రామాల ప్లేయర్లు కలిసి 10 జట్లుగా ఏర్పడి ఈ టోర్నీలో పాల్గొంటున్నారు. ప్రతి టోర్నీలో అన్ని గ్రామాల క్రీడాకారులు ఉండేలా టీంలను రూపొందించారు. ఈ టోర్నమెంట్‌కు మాజీ సర్పంచ్ కెంద గంగాధర్ స్పాన్సర్ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన హాజరై పోటీలను ప్రారం భించి మాట్లాడారు. తనకు తానుగా ముం దుకు వచ్చి ప్రతి సంవత్సరం కెఎంసిఎ ఆధ్వర్యంలో టోర్న మెంట్‌ను తన సొంత ఖర్చులతో నిర్వహిస్తానని హామీ ఇచ్చారు. నైపుణ్యం గల క్రీడాకారులకు ఎల్లప్పుడూ సహాయ, సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, ఆసక్తి గల క్రీడల్లో నైపుణ్యం పెంపొందించుకుంటే భవిష్యత్ బంగారుమయంగా మారుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ తిరుపతి, మల్యాల దేవయ్య, కదిరి శ్రీనివాస్, అనుపాటి భూం రెడ్డి, మహేందర్, మెరుగు లక్ష్మణ్, మల్లేశం, రవీందర్, జగన్, ఇన్‌ఛార్జి ఎస్ఐ రాహుల్ రెడ్డి తదితరులున్నారు.

# మంత్రుల భద్రత దృష్ట్యా కొనుగోలు చేశాం

రుద్రంగి ప్రభాతవార్త:



రుద్రంగి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో ఆదివారం రోజున రుద్రంగి కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రెస్ మీట్ నిర్వహించగా. మార్కెట్ కమిటీ ఛైర్మన్ చేలకల తిరుపతి మాట్లాడుతూ శుక్రవారం రోజున రుద్రంగి గ్రామంలో మంత్రుల పర్యటన సందర్భంగా హెలిప్యాడ్ వద్ద ఉన్న వడ్లను డీసీఎంఎస్ ద్వారా వడ్లు కొనుగోలు వేగంగా జరపడం జరిగినది ఎందుకనగా మంత్రుల భద్రత దృష్ట్యా కొనుగోలు చేశాం. అక్కడున్నటువంటి పరిస్థితులకు అనుకూలంగా వడ్లను కాం టా పెట్టించి తా టీ పత్రిలు తీయించడం జరిగింది. తప్ప మరొక టీ కాదు ప్రతిపక్ష నాయకులు మంచి సూచనలు సలహాలు ఇవ్వాల్సిం దిగా తెలియజేశారు. గతంలో ప్రభుత్వం మే డే తర్వాత పది రోజులకు ప్రారంభమైంది కొనుగోలు. ఇప్పుడు మే డేకు ముందు పది రోజులు ముందు కొనుగోలు ప్రారంభం చేయడం జరిగింది. అంటే ఆ డేట్కు ఈ డేటుకు చూస్తే అప్పుడు కేవలం 20 లారీలు వెళ్ళింది. ఈ ప్రభుత్వం కొనుగోలు ఇప్పటివరకు 150 లారీల నుంచి 170 లారీల వరకు జోకడం జరిగింది. ప్రతిపక్ష సభ్యులు గమనించాల్సింది అదేవిధంగా మహిళలు రైతులు కూడా ఈ యొక్క వడ్లు కొనుగోలు కేంద్రాలు ఎంత తొందరగా జరుగుతున్నాయో మరి గౌరవనీయులు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చొరవతో ఇంత తొందరగా వడ్లు కొనుగోలు జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ చెలుకల తిరుపతి, తర్రె మనోహర్, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, గండి నారాయణ, తర్రె లింగం, మాడిశెట్టి అభిలాష్, దయ్యాల శ్రీనివాస్, సునీల్, అక్కని పెల్లి శ్రీనివాస్, ఎర్ర అరవింద్, గండి అశోక్,చెలుక ల.శ్రీనివాస్, పందుగగంగాధర్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## తొర్రూరు వార్త

### ఆధార్ సవరణలో తర్జనభర్జన

**-సమస్యను పరిష్కరించాలంటున్న గ్రామస్థులు**

చిన్నగూడూరు,మే18,(ప్రభాతవార్త:







చిన్నగూడూరు మండలంలో ఆధార్ సవరణలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్నగూడూరు పోస్టల్ పిన్‌కోడ్ 506104నెంబర్ కొట్టగానే గూడూరు అని చూపించడంతో గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. ఇటీవల కాలంలో ఆధార్ సవరణలో భాగంగా అడ్రస్ వద్ద పిన్‌కోడ్ 506104కొట్టగానే చిన్నగూడూరుకు బదులుగా గూడూరు అని చూపిస్తుందని దీంతో ఆధార్ సెంటర్ నిర్వాహకులు సైతం అయోమయంలో పడుతున్నారు. ఇప్పటికైనా పోస్టల్ అధికారులు సమస్యను సవరించి పిన్‌కోడ్ కొట్టగానే చిన్నగూడూరు వచ్చే విధంగా ఏర్పాట్లు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

### మల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవి కోసం రసవత్తర పోరు

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత్ వార్త,

ములుగు జిల్లాలో నూతనంగా ఏర్పడిన మల్లంపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవిపై నాయకుల మధ్య రసవత్తర పోరు జరుగుతుంది. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడం పాటు మల్లంపల్లి నూతన మండలంగా ఏర్పడడంతో మండల అధ్యక్ష పదవి పై పోటీ పెరిగింది. ముఖ్యంగా ఈ పోటీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కత్తి మొగిలి గౌడ్,ముత్యాల వెంకటేశ్వర్లు,మాజీ ఉపసర్పంచ్ చెరుకుపల్లి శ్రీకాంత్ రెడ్డి మధ్య జరుగుతున్నట్లు వినికిడి. ముగ్గురు వ్యక్తులు మండలంలో సీతక్క ప్రధాన అనుచరులుగా ఉన్నప్పటికీ అధ్యక్ష పదవిపై ఎవరు వెనక్కి తగ్గడం లేదని తెలుస్తోంది.శ్రీకాంత్ రెడ్డి గతంలో మల్లంపల్లి ఉప సర్పంచ్ గా ఉన్నారు ముత్యాల వెంకటేశ్వర్లు, కత్తి మొగిలి గౌడ్ సీనియర్ నాయకులుగా పార్టీకి అన్ని రకాలుగా తమ సేవలు అందించారు.కత్తి మొగిలి గౌడ్ భవిత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడిగా ములుగు నియోజకవర్గ స్థాయిలో అనేక సంవత్సరాలుగా తన సేవలు అందిస్తూ వచ్చారు.గతంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జనరల్ సెక్రెటరీగా కూడా బాధ్యతలు నిర్వహించాడు, అప్పటి టిడిపి ప్రభుత్వ హయాంలో తీవ్రమైన కరువుతో రైతులు ఆత్మహత్యలు చేసుకున్న సందర్భంలో కూడా జిల్లావ్యాప్తంగా అంబలి కేంద్రాలను ఏర్పాటు చేసి తన సేవ తాత్పర్యతను చాటుకున్నారు.సీతక్క గెలుపు కోసం నియోజకవర్గ స్థాయిలో కార్యకర్తలను నాయకులను సమన్వయ పరచడంలో కీలకపాత్ర వహించాడు.దీనితో ఈ మండల అధ్యక్ష పదవిపై పోటీ రసవత్తరంగా మారింది. మంత్రి సీతక్క నిర్ణయమే ఫైనల్ అని తెలుస్తుంది.

### తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా కోడూరి

తల్లాడ, మే 18, ప్రభాతవార్త

తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులుగా కోడూరి నాగేశ్వరరావు, కార్యదర్శిగా నంబూరి కనకదుర్గా ప్రసాద్, కోశాధికారిగా అనుమోలు సర్వేశ్వరరావులను ఎన్నుకున్నారు. ఆదివారం తల్లాడలో 2025-26 ఆర్థిక సంవత్సానికి సంబంధించి లయన్స్ క్లబ్ సభ్యులు సమావేశమై కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కర్నాటి లక్ష్మారెడ్డి, దారా శ్రీనివాసరావు, వేమిరెడ్డి వెంకట నారాయణరెడ్డి, బెల్లంకొండ ఆంజనేయులు, శీలం వెంకటరెడ్డి, మారెళ్ళ వెంకటేశ్వరరావు, శీలం వెంకటరెడ్డి, నున్నా చిన్న తిరుమలరావు, తోట మురళి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు నూతనంగా ఎన్నికైన వారిని ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.

# భద్రాద్రికి పాదయాత్రగా హనుమాన్ భక్తులు

**గూడూరు, మే 18, ప్రభాతవార్త**

మండలంలోని నాయకపల్లి గ్రామానికి చెందిన హనుమాన్ మాలధారణ



భక్తులు భద్రాద్రి పుణ్యక్షేత్రానికి పాదయాత్రన బయలుదేరారు. ఈమేరకు గ్రామంలోని దాసాంజనేయస్వామి ఆలయం వద్ద 11 మంది హనుమాన్ స్వాములు ఇరుముడి ధరించి అనంతరం భద్రాద్రికి పయనమయ్యారు. అక్కడ స్వామిని దర్శించుకొని దీక్ష విరమణ చేయనున్నారు. పాదయాత్రగా బయలుదేరిన వారిలో గురుస్వాములు కుండె కుమారస్వామి, తండ శ్రీనివాస్, గంధం సురేష్, తూర్పాటి సంపత్, గుండె చరణ్‌లతో పాటు గైరబోయిన నరేష్, గైరబోయిన రాజేందర్, జాటోతు హనుమ, తూర్పాటి అజయ్, గంధం నితిన్, తూర్పాటి జీవన్‌కుమార్‌లు ఉన్నారు.

# టీచర్లకు 010 ద్వారా వేతనాలు ఇవ్వాలి

**కేసముద్రం, మే 18, ప్రభాతవార్త**

మాడల్‌స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా వేతనాలు



చెల్లించేలా చర్యలు తీసుకోవాలని మండలంలోని కల్వల మాడల్‌స్కూల్ ప్రిన్సిపాల్‌తో పాటు సిబ్బంది విజ్ఞప్తి చేసారు. ఈమేరకు ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఒక కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని వీరు కలిసి వినతిపత్రం అందజేసారు. మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి ద్వారా తమ సమస్యల గురించి నరేందర్‌రెడ్డికి వివరించినట్లు తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ప్రిన్సిపాల్ నవీన్, ఉపాధ్యాయబృందం ఉన్నారు.

# ఆర్థిక సాయం అందించిన జన్ను కనుకయ్య యాదవ్

**పర్వతగిరి, మే 18, ప్రభాతవార్త**

పర్వతగిరి మండలం జమలాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు గోదారి రాజు తల్లి కి.శే.గోదారి అలివేలు అకాల మరణం చెందగా వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంతి ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు ఆదివారం జమాల్‌పురం కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు జన్ను కనుకయ్య యాదవ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో గోదారి నరేష్, బైరబోయిన సాదయ్య, కారింగుల కిషన్, గోదారి సంపత్, దుడ్డు రాజు, బండి కుమారి, గోదారి నవీన్, జిల్లా సతీష్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# సభ్యుల సహకారంతో లయన్స్ క్లబ్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దా

**తల్లాడ, మే 18, ప్రభాతవార్త**

లయన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో తల్లాడ లయన్స్ క్లబ్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దడం జరిగిందని లయన్స్ క్లబ్ చైర్మన్ బెల్లంకొండ ఆంజనేయులు తెలిపారు. ఏడాది కాలం నుండి తాను చేస్తున్న కార్యక్రమాలకు రెండు ఇంటర్నేషనల్ అవార్డులు, ఓ సారి ఉత్తమ లయన్స్ క్లబ్ అవార్డు దక్కడం ద్వారా లయన్స్ క్లబ్‌కు గుర్తింపు లభించిందన్నారు.




# వరి కొయ్యలకు నిప్పుతో..పర్యావరణానికి వాటిల్లుతున్న నష్టం

**నడిగూడెం, మే 18, ప్రభాతవార్త:**

వానాకాలం, యాసంగి వ్యవసాయ పనులు ముగియగానే రైతులు వరి కొయ్యలను తగలబెడుతూ ఉంటారు. ఈ పద్ధతి కేవలం మన రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా వరి సాగు చేసే పలు రాష్ట్రాల్లో దాదాపు ఇదే పద్ధతిని ఉపయోగించడం గమనించవచ్చు. అయితే ఈ విధంగా చెయ్యడం తో పర్యావరణానికి ,మట్టికి తీరని నష్టం వాటిల్లుతుంది. వరి సాగు చేసే హర్యానా , పంజాబ్ ప్రాంతాల్లో ఎక్కువశాతం రైతులు ఈ పద్ధతిని పాటించడం ద్వారా ఢిల్లీలో వాయుకాలుష్యం పెరగడానికి ఒక ప్రధాన కారణంగా మారుతుంది. గతంలో వరి గడ్డిని కొడవళ్ల సహాయంతో కోతలు కోసేవారు.గడ్డి అడుగుభాగం వరకు కోసి పశువులకు మేతగా వాడేవారు. అయితే ఇప్పుడు వరి కోత కోసే యంత్రాలు అందుబాటులోకి రావడం మరియు పాడి పశువుల సంఖ్య తగ్గిపోవడం వలన గడ్డి వినియోగం కూడా చాలా వరుకు తగ్గిపోయింది. వరి కోత కోసే యంత్రాలు సగం ఎత్తువరకు మాత్రమే గడ్డిని కొస్తాయి. పొలంలో మిగిలిన గడ్డి దున్నే సమయంలో అడ్డుగా ఉంటుందని తగలబెట్టడం జరుగుతుంది. ఇలా చెయ్యడం ద్వారా పర్యావరణ కాలుష్యంతో పాటు, మట్టికి కూడా నష్టం వాటిల్లుతుందని శాస్త్రజ్ఞులు సూచిస్తున్నారు అని నడిగూడెం మండల వ్యవసాయ అధికారి ఆర్ దేవ ప్రసాద్ తెలియజేశారు. పొలంలో మిగిలిన వరి గడ్డిని మరియు కొయ్యలను తగలబెట్టడం ద్వారా, ముందుగా మట్టిలోని తేమ మొత్తం ఆవిరైపోతుంది.

అంతేకాకుండా పంటకు మేలు చేసే ఎన్నో జీవరాసులు కూడా నశిస్తాయి. కొయ్యలను కాల్చడం వలన మట్టి గట్టిపడుతుంది దీనివలన మట్టిని దున్నడం కష్టమవుతుంది. పంట ఆవేశాలను కాల్చినప్పుడు ఉత్పన్నమయ్యే పొగ మరియు బూడిద వాతావరణ కాలుష్యం పెరుగుతుంది. పైగా ఈ పద్ధతిని ఎక్కువకాలం అనుసరిస్తే భూమిలోని కొన్ని పోషకాలు నశించే అవకాశం కూడా లేకపోలేదు, దీనివలన తరువాతి కాలంలో వేసిన పంట దిగుబడి కూడా తగ్గిపోతుంది. వరి కొయ్యల ద్వారా ఎన్నో ఉపయోగాలు ఉన్నాయి. ముందుగా వీటి వేర్లు భూమిని పట్టి ఉంచి నీటిని, మరియు ఇతర పోషకాలను పోనివ్వకుండా చేస్తాయి. వేర్లు మట్టిని పట్టి ఉంచడం చేత మట్టి వృథా తగ్గుతుంది. వీటిని భూమిలో కలియదున్నడం ద్వారా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. పంట కోత కోసిన తరువాత, ఈ కొయ్యలను మరియు వరి గడ్డిని భూమిలో దున్నుకోవాలి, ఇలా చెయ్యడం ద్వారా మొక్కల అవశేషాలు భూమిలో కలిసి మట్టికి అదనపు పోషకాలు అందేలా చేస్తాయి.కొయ్యలు కలియదున్నిన వెంటనే పొటాషియం ఎరువులను కలపాలి ఇలా చెయ్యడం ద్వారా సేంద్రియ ఎరువుగా మారుతుంది.

వ్యవసాయ నిపుణులు కూడా వరి కొయ్యలను కాల్చకుండా దున్నుకోవడం మంచిదని రైతులకు సూచిస్తున్నారు. కలియదున్నితే భూసారం పెరుగుతుంది, భూమిలోని సూక్ష్మజీవుల సంఖ్య కూడా పెరుగుతుంది, పర్యావరణానికి ఎటువంటి హాని ఉండదు వ్యవసాయ శాఖ అధికారులు అంటున్నారు.

# పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించాలి

**మునగాల మే 18 ప్రభాతవార్త**

తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ పంచాయతీ మున్సిపల్ ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించిన మాదిరిగానే తెలంగాణ పంచాయతీ మున్సిపల్ ఎన్నికల్లోను వికలాంగులకు రిజర్వేషన్ కల్పించాలని వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మునగాల మండలం కలకోవ లో నిర్వహించిన సంఘం మునగాల మండలం ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో వికలాంగులకు అనేక హామీలు ఇచ్చి వికలాంగుల ఓట్లను కొల్లగొట్టి ముఖ్యమంత్రిగా గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి కి తెలంగాణలో 30 లక్షల మంది వికలాంగులు పడుతున్న బాధలు కనిపించకుండా పోవడం బాధాకరమని అన్నారు. తెలంగాణ పంచాయతీ



ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించడంతోపాటు అసెంబ్లీ ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చేందుకు వెంటనే ముందుకు రావాలని ముఖ్యంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు వికలాంగుల పెన్షన్ 6000 కు పెంచడంతోపాటు ఆర్టీసీల వికలాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని రాష్ట్రంలో వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరారు. రాష్ట్రంలో వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా గుర్తించి ప్రత్యేక అధికారులను నియమించాలని రాష్ట్రంలో వికలాంగులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు రాష్ట్రంలో వికలాంగుల అట్రా చితి చట్టం 2016 సమర్థవంతంగా అమలు చేయాలని ఇందిరమ్మ ఇళ్లలో వికలాంగుల రిజర్వేషన్ అమలు చేయని ప్రభుత్వ అధికారులను ఉద్యోగం నుంచి తొలగించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు .సంఘం మునగాల మండల అధ్యక్షులు గోపిరెడ్డి మదనమోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గోగుల శేఖర్ రెడ్డి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు సంఘం సంఘం జిల్లా యువజన విభాగం నాయకులు గుంటి శివకుమార్ జిల్లా ఉపాధ్యక్షులు మున్న మధు యాదవ్ సంఘ మహిళా నాయకురాలు పాల బిందెల శ్వేత తూర్పాటి చిన్న వెంకన్న పెద్ద వెంకన్న భువనగిరి భద్రయ్య బండారు నాగరాజు మద్దెల గోప తదితరులు పాల్గొన్నారు

# సిపిఐ మండల కార్యదర్శిగా కడియాల

**గరిడేపల్లి,మే18, ప్రభాతవార్త**

స్తిపిఐ మండల కార్యదర్శిగా గానుగ బండ గ్రామానికి చెందిన కడియాల అప్పయ్య ను మండల సహాయ కార్యదర్శిగా పోటు పూర్ణచం ద్ర రావు తో పాటు మరో ఏడుగురుని నూతన కార్యవర్గ సభ్యులుగా18 మందితో నూతన కౌన్సి ల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు ఆదివారం విలేకరుల సమావేశంలో తెలిపారు. గానుబండ గ్రామంలో శనివారం మండల మహాసభలో వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. తనపై నమ్మకంతో మండల కార్యదర్శిగా ఎన్నుకున్న మండలంలోని పార్టీ శ్రేణులు జిల్లా రాష్ట్ర పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.పేద మధ్యతరగతి మండల ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తానని వారన్నారు.ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన సెక్రటరీ, అసిస్టెంట్ సెక్రెటరీలను,సిపిఐ జిల్లా సమితి సభ్యులు త్రిపురం సుధాకర్ రెడ్డి,గానుబండ గ్రామ సిపిఐ సెక్రెటరీ పోకల ఆంజనేయులు,సహాయ సెక్రటరీ షేక్ పీర్ సాహెబ్,ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు పంగ సైదులు,మేండే లింగరాజు,వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు తాళ్ల తిరపయ్య రేడపొంగు సైదులు తదితరులు అభినందనలు తెలిపారు

# వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను పాటించాలి

**మునగాల మే 18 ప్రభాతవార్త**

వ్తాహనదారులు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని ఎస్సై ప్రవీణ్ కుమార్ కోరారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ డ్రైవింగ్ చేసే సమయంలో ఇంటివద్ద కుటుంబ సభ్యులు తమ కోసం ఎదురుచూస్తారని గుర్తుంచుకుని ముందుకు సాగాలని తెలిపారు. వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను తప్పకుండా పాటించాలని అన్నారు. మద్యం సేవించి, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేసి తమ విలువైన ప్రాణాలను తీసుకోవద్దన్నారు.ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని,కారు నడిపేవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని, వాహనాల ను నడిపే ప్రతి ఒక్కరూ అన్ని ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండి మద్యం సేవించకుండా రహదారి భద్రతా నియమాలు పాటించాలని సూచించారు.వాహనదారులు చేసే చిన్న చిన్న తప్పిదాలు వారి జీవితాలను తలకిందులు చేస్తాయన్నారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనల తో బాధ్యతగా నడుచుకోవాలన్నారు.

# ధాన్యం సేకరణలో జాప్యానికి తావులేకుండా చర్యలు

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద**

*నెక్కొండ, మే 18, (ప్రభాతవార్త)*

కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణలో జాప్యానికి తావులేకుండా ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద అధికారులను సూచించారు. ఆదివారం వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా పూర్తయ్యేందుకు సంబంధిత అధికారులు కేంద్రాల వద్ద క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని అన్నారు. ధాన్యం సేకరణను నిశితంగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. రైతుల నుంచి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వలు, మిల్లులకు తరలించిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా! ధాన్యం అమ్మకాల వివరాలతో కూడిన రసీదులు అందిస్తున్నారా? అని ఆరా తీశారు. తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు పంపించాలని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిలువలను వెంటనే ఖాళీ చేసే ప్రయత్నం చేయాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బందులు పడకూడదని, ధాన్యం తెచ్చిన వెంటనే నాణ్యతా ప్రమాణాలను పరిశీలించి తూకం వేయించాలని నిర్వాహకులను ఆదేశించారు.. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా సహకార అధికారి నీరజ, జిల్లా పౌరసరఫరాల అధికారి కిష్టయ్య, జిల్లా మేనేజర్ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.



## సరస్వతి పుష్కర ఏర్పాట్లను హెలికాప్టర్ ద్వారా పరిశీలించిన జిల్లా ఉన్నత అధికారులు

*కాళేశ్వరం, మే 18, (ప్రభాతవార్త)*



ఆదివారం కాళేశ్వరంలో జాయ్ రైడ్ ద్వారా సరస్వతి పుష్కర ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, కరీంనగర్ సిపి గౌస్ ఆలం, కరీంనగర్ స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్. ఆదివారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జాయ్ రైడ్ ద్వారా సరస్వతి పుష్కరాల ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పుష్కర ఘాట్లు, రహదారి సదుపాయాలు, శానిటేషన్, శుద్ధీకరణ చర్యలు, టెంట్ సిటీ, స్టాళ్ళు, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ సరస్వతి పుష్కరాలకు వచ్చే భక్తులకు జాయ్ రైడ్ హెలికాప్టర్ ద్వారా త్రివేణి సంగమం, కాళేశ్వర దేవస్థానం, కాళేశ్వరం చుట్టు ప్రక్కల అడవులు తదితర అందాలను వీక్షించడానికి జాయ్ రైడ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## జాయ్ రైడ్ హెలికాప్టర్ ద్వారా పరిశీలించిన కలెక్టర్ రాహుల్ శర్మ

*కాళేశ్వరం, మే 18, (ప్రభాతవార్త)*



హెలిప్యాడ్ వద్దజాయ్ రైడ్ హెలికాప్టర్, సరస్వతి ఘాట్ ను ఆదివారం ఉదయం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. భక్తులు కాళేశ్వరం అందాలను వీక్షించేందుకు అనువుగా జాయ్ రైడ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం సరస్వతి ఘాట్ ప్రాంతాలను పరిశీలించారు. ఏర్పాట్లను సమీక్షిస్తూ, వాకీటాకీ ద్వారా అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు. ఆదివారం భక్తుల రద్దీ పెరుగుతుందని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా అధికారులు వారి కేటాయించిన విధుల్లో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ప్రతి విభాగం అధికారులు వారి ప్రదేశాల్లో నిరంతరం పర్యవేక్షణ చేపట్టి, భద్రతా ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టంగా ఆదేశించారు. స్నాన ఘాట్స్ వద్ద పరిశుభ్రత పాటించాలని సూచించారు భక్తుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని, శుభ్రత, నీటి సరఫరా, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ తదితర ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశాల మేరకు సంబంధిత శాఖల అధికారులు తక్షణ చర్యలు చేపట్టారు.

## ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు సమర్థవంతంగా పనిచేయండి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

*కాళేశ్వరం, మే 18, (ప్రభాతవార్త)*

సరస్వతీ పుష్కరాలకు వచ్చే భక్తులకు ట్రాఫిక్ సమస్య లేకుండా పోలీసు అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా పనిచేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. ఆదివారం ఎస్పీ కిరణ్ ఖరే కాళేశ్వరానికి వచ్చే వివిధ రూట్లను, ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం అయ్యే అవకాశం ఉన్న వివిధ మార్గాలను స్వయంగా పరిశీలించి, డ్రోన్ ద్వారా ట్రాఫిక్ రద్దీని చూస్తూ, పోలీసు అధికారులు, సిబ్బందికి మార్గనిర్దేశం చేశారు. ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం కాకుండా ఫుట్ పెట్రోలింగ్, బైక్ పెట్రోలింగ్, పెట్రో కార్ ద్వారా అధికారులు, సిబ్బంది పనిచేయాలని, ముఖ్యంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోరకు వాహనాలు రోడ్డుకు ఇరువైపుల నిలపకుండా జాగ్రత్త పడాలనీ, పార్కింగ్ స్థలాల్లో పార్కింగ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలనీ అన్నారు.



# రోడ్డు నిర్మాణం పూర్తి... బస్సు కోసం ఎదురుచూపు

*చెన్నారావుపేట, మే 18, (ప్రభాతవార్త)*

రోడ్డు నిర్మాణం పూర్తయి నెలలు గడుస్తున్నా ఆర్టీసి బస్సు కోసం ప్రజలు ఎదురుచూస్తున్న దుస్థితి మండలంలో నెలకొంది. పల్లె పల్లెకు బస్సు సర్వీసు నడుపాల్సిన సమయంలో రోడ్డు సౌకర్యం ఉన్నా బస్సు సేవలు అందని ద్రాక్షగానే మారాయని పలువురు పేర్కొంటున్నారు.

**-నిలిచిన పలు సర్వీసులు....:** కాగా మండలంలో పలు గ్రామాలకు నిరంతరం కొనసాగే సర్వీసులు నిలిచిపోయాయి. నర్సంపేట ఆర్టీసి డిపో నుండి చెన్నారావుపేట, జల్లి, ఎల్లాయిగూడెం, పదహారుచింతల్‌తండా మీదుగా గూడూరు మండలం గుండెంగ, నెక్కొండ మండలం నాగారం వరకు బస్సు సర్వీసు కొనసాగేది. అలాగే నర్సంపేట నుండి చెన్నారావుపేట తిమ్మరాయినిపహాడ్, పాపయ్యపేట, బోజర్వు గ్రామాలకు అలాగే నర్సంపేట నుండి ఎల్లాయిగూడెం వరకు మరో బస్సు సర్వీసు కొనసాగేది.

**-నిలిచిన సర్వీసులతో ప్రజలు ఇబ్బందులు....:** కాగా ఈ మార్గాల్లో ప్రైవేటు వాహనాలు లేకపోవడంతో ప్రజలు ఎక్కువగా ఆర్టీసి బస్సులపైనే ఆధారపడి ఉండేవారు. బస్సు సర్వీసు లేక ఆయా గ్రామాలు, గిరిజన తండా వాసులు నానా అవస్థలు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు సర్వీసు ఎంతో విజయవంతంగా నడుస్తుంటే తమకు మాత్రం అందం లేదంటున్నారు. ఈ మార్గంలో బస్సు సర్వీసు తిరిగి ఏర్పాటు చేస్తే ఎంతో మంది ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందంటున్నారు.




**-రోడ్డు నిర్మాణం పూర్తి....:** కాగా గతంలో జల్లి నుండి ఎల్లాయిగూడెం, పాపయ్యపేట వరకు ఏర్పాటు చేసిన రోడ్డు జల్లిలో నిలిచిపోయింది. కాగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చొరవతో జల్లి గ్రామంలో అట్టి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేశారు. దీంతో వాహనాలు యధావిధిగా వెళుతున్నాయి. ఈ క్రమంలో ఈ మార్గంలో తిరిగి ఆర్టీసి బస్సును కొనసాగించాలని పలువురు కోరుతున్నారు. ప్రస్తుతం తిమ్మరాయిపహాడ్ మార్గంలో రోడ్డు పనులు నడుస్తున్నందున పాపయ్యపేట బస్సు సర్వీసును జల్లి, ఎల్లాయిగూడెం మీదుగా బోజర్వు వరకు నడిపించాలంటున్నారు. అలాగే నర్సంపేట నుండి జల్లి లింగగిరి నెక్కొండ వైపు వెళ్లే ఆర్టీసి బస్సు నిరంతరంగా నడిచేదన్నారు. లింగగిరి రోడ్డు పనులు అసంపూర్తిగా ఉండటం మూలంగా సర్వీసులు నిలిచిపోయాయన్నారు. అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణం పూర్తి చేసి బస్సు సర్వీసును కొనసాగించాలని పలువురు కోరుతున్నారు.



**-జల్లిలో బస్టాండు నిర్మించాలి...:** అటు నర్సంపేట ఇటు నెక్కొండ పలు గ్రామాలకు జల్లి గ్రామం ప్రధాన కూడలిగా ఉన్నందున గ్రామంలో ఆర్టీసి బస్టాండును నిర్మించాలని ఇదే గ్రామానికి చెందిన ఎన్‌హెచ్ఆర్‌సి జిల్లా ప్రధాన కార్యదర్శి సంగెం రమేష్ అన్నారు. గతంలో సైతం ఆర్టీసి అధికారులు బస్టాండును నిర్మించారన్నారు. అట్టి బస్టాండు శిథిలమై పోయిందన్నారు. ప్రయాణికుల రద్దీ వారి సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని ఆర్టీసి అధికారులు గతంలో మాదిరిగానే తిరిగి బస్టాండును నిర్మించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# కమ్యూనిస్టు పద్ధతిలో నూతన ఆదర్శ వివాహం

**-హిందూ,ముస్లిం,క్రిస్టియన్ సాంప్రదాయాలకు భిన్నంగా**

**-వివాహం జరిపించిన సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు రాఘవులు**

*మహబూబాబాద్ టౌన్,మే18,(ప్రభాతవార్త):*

హిందు, ముస్లిం, క్రిస్టియన్ మతాల సాంప్రదాయాలకు భిన్నంగా కమ్యూనిస్టు పద్ధతిలో జిల్లాకేంద్రంలోని పిఎస్ఆర్ కన్వెన్షన్‌లో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి రాఘవులు ఆధ్వర్యంలో ఆదివారం నూతన ఆదర్శ వివాహాన్ని జరిపించారు. వివరాల్లోకి వెళితే సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్-నాగమణి దంపతుల కుమారుడు ఆకాష్‌తో మహబూబాబాద్ చెందిన బొమ్మ వెంకటేశ్వర్లు-రోజా రమణిల కుమార్తె అమృత



వర్షిణిల ఆదర్శ వివాహాన్ని బి.వి రాఘవులు ఆచార్యత్వంలో కమ్యూనిస్టు పద్ధతిలో దండలు మార్పించి వివాహ ప్రమాణ పత్రాలపై సంతకాలు చేయించి వధువు,వరుడితో ప్రమాణ పత్రాలు చదివించి సాక్షుల సంతకాలతో ఆదర్శ వివాహాన్ని జరిపించారు. ఈ మేరకు మహబూబాబాద్ ఎంపి పోరిక బలరాంనాయక్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, తమ్మినేని వీరభద్రం, జి.నాగయ్య, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్‌లు, మాజీ మంత్రి సత్యవతిరాథోడ్‌లు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. దంపతులను ఆశీర్వదించిన వారిలో పోతినేని సుదర్శన్, జూలకంటి రాంగారెడ్డి, పాలడుగు భాస్కర్, నున్న నాగేశ్వర్‌రావు, గందు సావిత్రమ్మ, మాచర్ల రామచంద్రయ్య, మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్, రాములు, కృష్ణారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, గుగులోతు వెంకట్ నాయక్, ప్రముఖులు, న్యాయవాదులు, పారిశ్రామిక వేత్తలు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

